వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

విలేకరులు కావలెను
విశాఖ సమాచారమ్
తెలుగు దినపత్రికకు దిగువ తెలిపిన ప్రాంతములలో విలేకరులు కావలెను.
పాయకరావుపేట, కోటవురట్ల, నర్సీపట్నం, అడ్డురోడ్డు, తాళ్లపాలెం, ఎస్.కోట, కొత్తవలస, పెందుర్తి, ఆనందపురం, తగరపువలస, విజయనగరం, శ్రీకాకుళం రూరల్.
సంప్రదించండి : 9393949345, 7013765256

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 175 విశాఖపట్నం, 23 ఏప్రియల్ 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## రిజిస్ట్రేషన్ సేవలలో విప్లవం - ఇ-స్టాంపింగ్ ప్రారంభించిన ముఖ్యమంత్రి



ఏపీలో రిజిస్ట్రేషన్ సేవలు ఇక సులభతరం కానున్నాయి. ఇప్పటికే సచివాలయాల ద్వారానూ రిజిస్ట్రేషన్ సేవలను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పుడు తాజా రిజిస్ట్రేషన్ శాఖలో ఇ-స్టాంపింగ్ సేవలను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. దీని ద్వారా ఇక నుంచి ప్రజలే నేరుగా స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించే ఇ-స్టాంపింగ్ విధానం అందుబాటులోకి వచ్చింది. ప్రజలే స్వయంగా దస్తావేజులు తయారు చేసుకుని సులభతరంగా రిజిస్ట్రేషన్ చేసుకునే విధానం ఆవిష్కరించారు.

రిజిస్ట్రేషన్ సేవలను ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి ఆవిష్కరించిన ఇ-స్టాంపింగ్ విధానం ద్వారా పలు రకాల ప్రయోజనాలు పొందే వెసులుబాటు కలుగుతుంది. సాంకేతికతను వినియోగిస్తూ ఈ సేవలను సామన్యులకు దగ్గర చేసేలా ప్రభుత్వం ఈ కొత్త విధానం అమల్లోకి తెచ్చింది. దీని ద్వారా పలు ప్రయోజనాలు ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ విధానం సురక్షితమైనది, భద్రతగలది మరియు ఎలాంటి సాంకేతిక సమస్యలు లేనిదిగా స్పష్టం చేస్తున్నారు. www.shcilestamp.com వెబ్‌సైట్‌లో మరియు ఇ-స్టాంపింగ్ మొబైల్ యాప్ ద్వారా ఇ-స్టాంపులు ఆన్‌లైన్‌లో ధృవీకరించుకోవచ్చని వెల్లడించారు.

దీంతో పాటుగా.. నగదు,చెక్కు,ఆన్‌లైన్ (నెఫ్ట్, ఆర్టీజీఎస్, పీఓఎస్,యూపీఐ) ద్వారా సులభంగా చెల్లింపులు చేయవచ్చని చెప్పుకొచ్చారు. ఎస్‌బీఐ,ఆప్కాబ్, యూనియన్ బ్యాంకులకు చెందిన ఎంపిక చేసిన బ్రాంచ్‌లు, సీఎస్‌సీ కేంద్రాలు, స్టాంప్ అమ్మకందార్లు, స్టాక్‌హోల్డింగ్ బ్రాంచ్‌లు కలిపి మొత్తం 1400 కు పైగా కేంద్రాల వద్ద ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందని వివరించారు.

త్వరలో మరో వెయ్యి కేంద్రాల్లో ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రస్తుతం1400 కు పైగా ఎంపిక చేసిన కేంద్రాల వద్ద ఇ-స్టాంపింగ్ ద్వారా స్టాంప్ పేపర్లు కొనుగోలు చేసి సులభంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ ఛార్జీలను చెల్లించవచ్చని చెప్పారు. స్టాంప్ మరియు రిజిస్ట్రేషన్ శాఖ సెంట్రల్ రికార్డు నిర్వహించే ఏజెన్సీ అయిన స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఏపీ ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమంగా అధికారులు వివరించారు.

## నగరంలో పెరుగుతున్న కరోనా కేసులు..!

దేశ వ్యాప్తంగా కరనా కేసుల తీవ్రత కొనసాగుతోంది. కరోనా సబ్ వేరియంట్ కారణంగా కేసులు పెరుగుతున్నట్లు గుర్తించారు. కేసుల సంఖ్య పెరగటం మాత్రం ఆందోళనకు కారణమవుతోంది. కేంద్ర ఆరోగ్య శాఖ ఇప్పటికే పాజిటివ్ కేసులు ఎక్కువగా నమోదవుతున్న రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. గడిచిన 24 గంటల్లో కొత్తగా 12,193కరోనా కేసులు నమోదయ్యాయి. దాంతో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 67,556కి చేరుకుందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. కరోనా కారణంగా 42 మరణాలు గుర్తించారు.

తాజాగా కరోనా కేసుల్లో ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళలో ఎక్కువగా నమోదు అవుతున్నట్లు కేంద్రం చెబుతోంది. కేరళలో ఒక్క రోజే పది మంది కరోనా కారణంగా మరణించారు. ఇప్పటివరకూ దేశంలో 4,48,81,877 కరోనా కేసులు నమోదు కాగా, మొత్తం 5,31,300 మంది అసువులు బాసారు. దేశంలో ప్రస్తుతం యాక్టివ్ కేసుల శాతం 0.15గా ఉన్నట్టు కేంద్రం వెల్లడించింది. జాతీయ సగటు రికవరీ రేటు 98.66 శాతమని పేర్కొంది. అంతేకాకుండా, ఇప్పటివరకూ 220.66 కోట్ల కరోనా డోసులు పంపిణీ చేసినట్టు తెలిపింది. గతం రోజు కంటే నాలుగు శాతం కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయి.

కరోనా కొత్త ఇన్ఫెక్షన్లు విస్తరిస్తున్న వేళ అలసత్వ వద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరోసారి రాష్ట్రాలకు కేంద్రం అలర్ట్ చేసింది. కరోనా మహమ్మారి పూర్తిగా తొలిగిపోలేదని పేర్కొంది. అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్రాలకు లేఖ రాసారు. కోవిడ్ కేసుల సంఖ్య పెరుగుతున్న ఆస్పత్రుల్లో చేరికలు, మరణాల సంఖ్య తక్కువగా ఉంటున్నా..పాజిటివ్ కేసుల సంఖ్య ఎక్కువగా ఉందనే విషయం గుర్తించాలని సూచించింది. వ్యాప్తి ఎక్కువగా ఉందని అప్రమత్తం చేసింది. నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రం రాష్ట్రాలకు రాసిన లేఖలో స్పష్టం చేసింది.

## విజయవంతంగా పిఎస్ఎల్వి-55 ప్రయోగం



**తిరుపతి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ.. ఇస్రో మరో ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా పోలార్ శాటిలైట్ లాంచింగ్ వెహికల్-సీ55 రాకెట్‌ను విజయవంతంగా నింగిలోకి ప్రయోగించింది. తిరుపతి జిల్లా శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష పరిశోధన కేంద్రంలోని లాంచ్ ప్యాడ్-1 నుంచి ఈ మధ్యాహ్నం 2:19 నిమిషాలకు అంతరిక్షంలోకి దూసుకెళ్లిందీ రాకెట్.

రెండు శాటిలైట్లను అంతరిక్షంలోకి మోసుకెళ్లిందీ రాకెట్. ఈ రెండూ సింగపూర్‌కు చెందినవే. 741 కేజీల బరువు గల టెలియోస్-2, 16 కేజీల బరువు ఉండే లూమ్ లైట్-4 ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశపెట్టడానికి ఈ ప్రయోగాన్ని చేపట్టింది ఇస్రో. దీన్ని ప్రయోగించడానికి శుక్రవారం మధ్నాహ్నామే కౌంట్‌డౌన్‌ను చేపట్టిన విషయం తెలిసిందే. 25 గంటల 30 నిమిషాల పాటు ఈ కౌంట్ డౌన్ కొనసాగనుంది. ఈ ప్రయోగం పీఎస్ఎల్వీ సిరీస్‌లో 57వ ప్రయోగం.

రెండు ఉపగ్రహాలను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. దీనితో ఈ ప్రయోగం విజయవంతమైనట్లు ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రకటించారు. ఆయా ఉపగ్రహాల నుంచి గ్రౌండ్ స్టేషన్‌కు సంకేతాలు అందుతున్నాయని వివరించారు. తాజాగా చేపట్టిన ఈ మిషన్ సింగపూర్ వంటి విదేశీ వినియోగదారులకు మాత్రమే కాకుండా, అంతరిక్ష పరిశోధన రంగంలో ఏర్పాటైన దేశీయ స్టార్టప్‌లకూ ఉపయోగకరమని అన్నారు.

ఇటీవలే- ఇస్రో జెన్- 1 కాన్స్టెలేషన్ నెట్ వర్క్ శాటిలైట్లను ప్రయోగించిన విషయం తెలిసిందే. వన్ వెబ్ ఇంటర్నెట్ కంపెనీకి చెందిన 36 ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. బ్రిటన్ కు చెందిన నెట్ వర్క్ యాక్సెస్ అసోసియేట్స్ లిమిటెడ్ గ్రూప్ లో వన్ వెబ్ ఒకటి. మొత్తంగా 72 శాటిలైట్లను లో-ఎర్త్ ఆర్బిట్ లో ప్రవేశపెట్టడానికి ఇస్రోతో ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

గ్లోబల్ బ్రాడ్ బ్యాండ్ కవరేజిని మరింత మెరుగుపర్చడానికి 588 ఉపగ్రహాల ప్రారంభించాలంటూ వన్ వెబ్ సంస్థ తన భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుంది. దీనికోసం ఇస్రోతో అసోసియేట్ అయింది. తొలిదశలో 36 ఉపగ్రహాలను ప్రయోగించింది. దశలవారీగా వాటిని కక్ష్యలోకి ప్రవేశపెడుతుంది.

## "హీలింగ్ విత్ నేచర్" పుస్తకావిష్కరణ

డాక్టర్ అనిల్ జైన్ (యోగ గురువు) తన "హీలింగ్ విత్ నేచర్" అనే పుస్తకాన్ని భారతీయ జనతా పార్టీ గౌరవ జాతీయ అధ్యక్షుడు జెపి. నడ్డా జీకి విదేశాంగ శాఖ ఇన్‌ఛార్జ్ డాక్టర్ విజయ్ చౌతైవాలే సమక్షంలో అందించారు. బీజేపీ డా. సుజన్ చినోయ్ జీ, భారతదేశ జి20 అధ్యక్ష పదవికి ఛైర్మన్ థింక్20, ఎంపి-ఐడిఎస్ఎ డైరెక్టర్ జనరల్, రక్షణ మంత్రిత్వ శాఖ గవర్నమెంట్ భారతదేశం & గౌరవనీయ భారత ప్రధాన మంత్రి, డాక్టర్ వినయ్ సహస్రబుద్ధే జీ, అధ్యక్షుడు ఐసిసిఆర్ మరియు ఇతర ప్రభుత్వ సలహాదారు. న్యూఢిల్లీలోని చాణక్యపురిలోని సుష్మా స్వరాజ్ భవన్ (పార్వసీ భారతీయ కేంద్రం), అధికారులు, దౌత్యవేత్తలు.

హీలింగ్ విత్ నేచర్ పుస్తకాన్ని ప్రసిద్ధ ప్రచురణకర్త కితాబ్‌వాలే ఆంగ్ల భాషలో ప్రచురించారు మరియు ఈ పుస్తకం అమెజాన్ ఫ్లిప్‌కార్ట్ వంటి సోషల్ మీడియా సైట్‌లలో అందుబాటులో ఉంది.

పుస్తకం గురించి- ప్రకృతితో వైద్యం చేయడం అనేది శారీరక, మానసిక మరియు భావోద్వేగ శ్రేయస్సును ప్రోత్సహించడానికి సహజ ప్రపంచం యొక్క చికిత్సా శక్తిని ఉపయోగించడం. అడవులు, ఉద్యానవనాలు లేదా నీటి వనరుల దగ్గర సమయం గడపడం, స్వచ్ఛమైన గాలిని పీల్చడం మరియు భూమి యొక్క సహజ మూలకాలతో అనుసంధానించడం వంటి చర్యలు ఒకరి ఆరోగ్యం మరియు వైద్యం ప్రక్రియపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి.

నేటి ప్రపంచంలో, శరీర వ్యవస్థలో దాని ప్రతికూల మరియు ప్రతిచర్య స్వభావం కారణంగా ఔషధం, ప్రత్యేకించి ఆధునిక ఔషధం యొక్క ఉపయోగం నుండి దూరంగా వెళ్లే ధోరణిని మనం గమనించవచ్చు. అలా భయపడి, కొందరు వ్యక్తులు తమ రోగాల కోసం ఆయుర్వేద లేదా యునాని వైద్య చికిత్సల కోసం వెతుకుతున్న సహజ మూలికల వంటి స్వదేశీ ఔషధాల వినియోగాన్ని ఇష్టపడతారు. మరికొందరు హోమియోపతి చికిత్స కోసం ప్రధానంగా దాని సాధారణ మందుల కోసం వెళ్లాలనుకుంటున్నారు.

ఈ చివరి చికిత్సా విధానాలు వాటి స్వంత మార్గంలో సరైనవి మరియు ప్రత్యేకమైనవి అయినప్పటికీ, నివారణ కోసం ప్రకృతిని ఉపయోగించడం భిన్నంగా ఉంటుంది. ఇది జీవితం యొక్క ఒక మార్గం, ఇది ఒకసారి సంపాదించినప్పుడుబీ ఒక వ్యక్తి వ్యాధిని మాత్రమే కాకుండా, ఔషధాన్ని కూడా వదిలించుకుంటాడు. నేచురోపతి లేదా నేచర్-క్యూర్ అని కూడా పిలుస్తారు, ఇది ఒకరి స్వంత వైద్యుడిగా ఉండాలని కోరుకుంటుంది మరియు ఈ ప్రయోజనం కోసం, ఒక వ్యక్తికి అవసరమైన ప్రాథమిక విషయం ఏమిటంటే, స్వీయ-చికిత్స కోసం తనను తాను సిద్ధం చేసుకోవడానికి ప్రకృతిని పూర్తిగా అధ్యయనం చేయడం, ఇది దాని లక్షణాలలో ఒకటి.

రచయిత గురించి- డాక్టర్ అనిల్ జైన్ యోగా మరియు నేచురోపతిలో నిపుణుడు మరియు పండ్లు, కూరగాయలు, పచ్చి గడ్డి మరియు గోధుమ గడ్డి ద్వారా అనేక వ్యాధులను నయం చేయడం ద్వారా పేద ప్రజల కష్టాలను పరిష్కరించడంలో తన నైపుణ్యాన్ని ఉపయోగించారు. అతను పరిశోధన మరియు అనుభవం ద్వారా సహజమైన విషయాల కలయికను అభివృద్ధి చేశాడు మరియు పేద మరియు పేద ప్రజలకు స్వచ్ఛందంగా స్వచ్ఛందంగా ఉచిత చికిత్సను అందజేస్తాడు.



యోగా గురువుగా, కైలాష్ మానసరోవర్‌లో 22000 అడుగుల ఎత్తులో ఉన్న ప్రజా సంస్కృతికి ప్రయోజనం చేకూర్చడం కోసం యోగా యొక్క అనేక ప్రపంచ సమావేశాలలో పాల్గొనడం మరియు 88 కంటే ఎక్కువ విభిన్న యోగాసనాలను ప్రదర్శించడం వంటి అనేక విజయాలు ఆయన పేరు మీద ఉన్నాయి.

## కావ్యను పరామర్శించిన లక్ష్మీ నారాయణ

### ● 8 ఏళ్లుగా జిబి సింద్రోమ్‌తో బాధపడుతున్న కుమారి కావ్య

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జిబి సింద్రోమ్ అరుదైన వ్యాధితో నేటి వరకు అనారోగ్యంతో బాధపడుతుంది.( కుమారి కావ్య విశాఖపట్నం శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో 9వ తరగతి విద్యార్థిని) ఆనాటి నుండి నేటివరకు ట్యూబ్ తో ముక్కు ద్వారా ద్రవ పదార్థాలు మాత్రమే ఇవ్వడం జరుగుతుంది . నేటివరకు ఎటువంటి ఆహారం తీసుకోవడానికి అవకాశం లేదు.

తన అనారోగ్యానికి లక్షల్లో ఖర్చు చేయడం జరిగింది.

ఖర్చు కోసం తన తండ్రి హరికుమార్ రైల్వే లో సీనియర్ టెక్నీషియన్ ఉద్యోగానికి స్వచ్ఛంద విరామన చేయవలసి వచ్చింది. తన కూతుర్ని ఎలాగైనా బతికించుకోవాలనే ఆశతో తన సొంత ఇంటిని కూడా అమ్ముకోవడం జరిగింది. కావ్య సోదరుడు ఆర్థిక పరిస్థితులు కారణంగా తన డిగ్రీ చదువును మధ్యలోనే విరమించడం జరిగింది, నేడు అద్దె ఇంట్లో ఉంటూ ఒకపక్క ఆర్థిక పరిస్థితులు, మరోపక్క కూతుర్ని బతికించుకోవాలనే ఆశతో కావ్య కుటుంబం మానసిక శోభతో క్షీణ అవస్థలో ఉన్నది . కావున విశాఖ నగరంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు ,మానవతావాదులందరూ ముందుకొచ్చి తన ఇంటి ఆడబిడ్డగా భావించి తమ శక్తిమేరకు ఆర్థిక సహాయం చేసి ఆడబిడ్డకు పునర్జన్మ కల్పిస్తారని ఆశిస్తున్నాం. జేడీ లక్ష్మీనారాయణ ఐపీఎస్ అధికారి ( రిటైర్డ్ ) వారు మాట్లాడుతూ కావ్య ను చూసి చలించిపోయారు, కావ్య పరిస్థితిని కుటుంబం పరిస్థితిని విచారణ వ్యక్తం చేశారు , కావ్యకి కావాల్సిన వైద్య సదుపాయం గురించి కనుక్కొని తెలుసుకొని సహాయానికి నా వంతు ప్రయత్నం చేస్తానని, కావ్య సోదరుడు చెల్లెలికి చేస్తున్న సేవలను, దీపక్ ఎగ్జామ్ రాసి , ఆర్థిక పరిస్థితి వలన తన విద్యను విరమించిన దీపక్, పూర్తి సహకారం చేస్తానని తెలియజేశారు, పట్టా ఫౌండేషన్ చూపిన చొరవ అభినందనీయమని, ఫోటో ఫౌండేషన్ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు, ఈ సందర్భంగా చినువాల్తేరు విశాఖపట్నం జిల్లా పట్టా ఫౌండేషన్ తమ వంతు

20,000 రూ.ఆర్థిక సహాయాన్ని అందించారు . పట్టా ఫౌండేషన్ సంస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ మాట్లాడుతూ ఆర్థిక సహకారం అందించిన మిత్రులకు అభినందనలు తెలియజేస్తూ,గౌరవ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే స్పందించి కావ్య పునర్జన్మకు సహాయం అందించాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. మీడియా, పాత్రికేయ మిత్రులు సీఎంగా దృష్టికి తీసుకెళ్లవలసిందిగా కోరడమైనది.డా. గొండు సీతారాం రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యుడు

మాట్లాడుతు కుమారి కావ్య ను చూసి ఇంత చిన్న వయసులో ఇటువంటి వ్యాధి రావడం చాలా బాధాకరమని, కావ్య తల్లిదండ్రులకు ఈ సమయంలో సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని, కావ్య ఆరోగ్య సమస్య రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ దృష్టికి తీసుకెలి తద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వరకు తెలియజేసి మీకు తగు న్యాయం చేయుటకు నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. కావ్య సమస్యను మా అందరి దృష్టికి తీసుకొచ్చి , కావ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పట్టా ఫౌండేషన్ సభ్యులందరికీ, ఫౌండేషన్ వ్యవస్థాప అధ్యక్షులు పట్టా రమేష్ బాబు సేవలును అభినందించారు.



**కుమారి కావ్య తండ్రి కె. హరికుమార్ ఫోన్ పే, గూగుల్ పే నెంబర్ o91 98483 23144 మరియు కెనరా బ్యాంక్. కె హరి కుమార్**
**A/c 35802010060107**
**IFSC Code: CNRB0013580**
**దాతలు ఎవరైనా సహాయం అందించాల్సిందిగా కోరడమైనది.**

జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం

# రాష్ట్ర పీఆర్వోగా హేమసుందర్



**అనంతపురం, (విశాఖ సమాచారమ్):** జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఏపీ స్టేట్ ప్రెస్ రిలేషన్ ఆఫీసర్ (పీఆర్వో)గా విశాఖ నగరానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమ సుందరరావును నియమిస్తూ జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు "నీలూరి రుషింగప్ప" నియామక ఉత్తర్వులు జారీ చేశారు. నేటి నుండి రాష్ట్ర%శీ%లో స%శీ%ఘ కమిటీలు వేయించి చేనేత వర్గాల సమస్యలపై స్పందించి వాటిని మీడియా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుపోయి చేనేత కార్మికులకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందే విధంగా పోరాటం చేయాలని సూచించారు.

చేనేతలను చైతన్య పరిచి సంఘం అభివృద్ధికి పాటుపడాలని వాటి నివేదికలు రాష్ట్ర,కేంద్ర శాఖలకు పంపాలని అలాగే రాష్ట్ర కమిటి సూచన మేరకు నడచుకొని సంఘం నియమ నిబంధనలు పాటించాలని

జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప ఆదేశాలు జారీ చేశారు.

## పార్వతీపురం జిల్లాలో విద్యా శాఖ సిబ్బంది సస్పెన్షన్ అన్యాయం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ పర్యటనలో డిఇఓ,వీరఘట్టం ఎం.ఇ.ఓ., కెజిబివి ప్రిన్సిపల్, జిసిడిఓ అధికారులను లను సస్పెండ్ చెయ్యడం అత్యంత బాధకరమైన సంఘటన అని ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ డా. వేపాడ చిరంజీవి రావు అన్నారు. ఈ మేరకు ఆయన విడుదల చేసిన ప్రకటనలో కేవలం గణిత శాస్త్ర పాఠ్యపుస్తకాన్ని పంపిణీ చెయ్యలేదనే చిన్న కారణంతో సస్పెండ్ చేసి ఉపాధ్యాయులపై ఒత్తిడిని తీసుకు వచ్చి భయభ్రాంతులకు గురి చేయడం సమంజసం కాదన్నారు. సస్పెన్షన్ను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఈ విషయాన్ని తక్షణమే పునరాలోచించి సస్పెన్షన్ ను వెనుకకు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

జిల్లా విద్యాశాఖాధికారి మంచి విద్యావేత్తబీ మంచి విలువలు కలిగిన వ్యక్తిగా పేరు పొందారని.. అటువంటి వ్యక్తిని సస్పెండ్ చెయ్యడం ఉపాధ్యాయ లోకాన్ని అవమానించినట్టేనని అన్నారు. ఉన్నతాదికార్లు వారి పర్యటనలో ఏమైనా పొరపాట్లు గుర్తిస్తే మొదట సంభదిత ప్రభుత్వ సిబ్బందిని మందలించి లేదా షోకాజ్ నోటీస్ జారీ చేసి వివరణ తీసుకోవాలని అన్నారు. వివరణతో సంతృప్తి చెందకపోతే విచారణ కమిటీ వేసి అప్పుడు సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం విపరీతమైన పని ఒత్తిడి వల్ల చాలా మంది ఉపాధ్యాయులు స్వచ్ఛంద పదవీ విరమణకు ఉపక్రమిస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులను, ప్రభుత్వ ఉద్యోగులను పరిపాలనలో భాగంగా చూడకుండా, శత్రువులుగా భావించడం సరికాదని, ఈ ధోరణిని మార్చుకోవలసి అవసరం వుందని చిరంజీవిరావు పేర్కొన్నారు.

కస్తూర్బా బాలికల పాటశాలల ఉపాధ్యాయులకు రెండు నెలల నుంచి జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయం పై ఎవరిని సస్పెండ్ చెయ్యాలని ప్రశ్నించారు. ప్రభుత్వమే పుస్తకాల పంపిణీ ఆలస్యం చేసిందని.. ఈ విషయంలో ఎవరిని సస్పెండ్ చెయ్యాలని ప్రశ్నించారు. అధికారులు సమస్యను సృష్టించి పెద్దది చేయడం కన్నా దానిని పరిష్కరించడం ముఖ్యమనే విషయాన్ని గుర్తించాలని ఎమ్మెల్సీ వేపడా చిరంజీవిరావు పేర్కొన్నారు.

## ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలు దాటితే అప్‌డేట్ చేసుకోవాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆధార్ కార్డు తీసుకుని 10 ఏళ్ళు దాటితే ఆధార్ కార్డు నవీకరణ చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాస మూర్తి అన్నారు. కలెక్టరేట్‌లో సమావేశ మందిరం నందు జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ రెండవ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ ఆధార్ కార్డు ద్వారా బ్యాంక్ ఖాతా, సిమ్ కార్డ్, వివిధ ఉపకార వేతనాలు, ఆదాయపు పన్ను, బ్యాంకు రుణాలు, ఒక దేశం ఒక రేషన్ కార్డు కింద దేశంలో ఎక్కడైనా సరుకులు పొందేందుకు అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను నవీకరించిన ఆధార్‌తో పొందవచ్చని ఆధార్ కార్డులను అప్‌డేట్ చేయాలని ఆయన సూచించారు. దీనికోసం ఏదైనా అడ్రస్ ప్రూఫ్ , ఐడెంటిటీ ప్రూఫ్ తో దగ్గరలోని ఆధార్ కేంద్రం, మండల ప్రధాన కేంద్రము లోని సచివాలయం, బ్యాంక్ , పోస్ట్ ఆఫీస్, వ్యక్తిగతంగా ఆన్లైన్ లో గాని అప్డేట్ చేయవచ్చని అన్నారు. జూన్ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్లో ఆధార్ అప్డేట్ ఉచితమని పేర్కొన్నారు. ఆధార్ తీసుకొని 10 సంవత్సరాలు నిండి ఈ పది సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా అప్డేట్ చేసినట్లయితే అవసరం లేదని తెలిపారు . జిల్లాలోఅప్ డేట్ చేయని వారు సుమారుగా 4 లక్షల జనాభా ఉన్నారని , వీరంతా అప్ డేట్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అడ్రెస్ ప్రూఫ్ లేనట్లయితే వారి సచివాలయం లో 20/- చెల్లించి సర్టిఫికెట్ పొందవచ్చని తెలిపారు . ఆధార్ అప్ డేట్‌కు సంబంధించిన సమాచారం, వివరాలు కోరకు టోల్ ఫ్రీ నెంబర్ 1947, help@uidai.net.in వెబ్ సైట్‌ను వినియోగించుకోవాలని డిఆర్వో తెలిపారు.ఆధార్ కలిగిన ప్రతి చిన్నారి 5 మరియు 15 సంవత్సరాలు వయస్సు రాగానే అప్డేట్ చేయాలని అన్నారు. శిశు ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని, బిడ్డ పుట్టిన వెంటనే సంబంధిత ఆసుపత్రిలో జనన ధ్రువీకరణ పత్రం పొందాలని సూచించారు. 15 సంవత్సరాలు దాటిన పిల్లలకు పాఠశాల, కళాశాలల లో ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి ఆధార్ అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఆధార్ అప్డేట్ కొరకు ప్రతి ఒక్కరూ ఆథరైజ్డ్ ఆధార్ సెంటర్ ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఇంటి నుంచి ఆధార్ బయోమెట్రిక్స్ అప్డేట్ చేసుకునే వారికి ప్రత్యేక చార్జీలతో 700 /- మొదటి వ్యక్తికి , తదుపరి వ్యక్తులకు 350/- ఛార్జ్ చేయడం జరుగునని తెలిపారు. ఆధార్ సెంటర్‌లలో అధికంగా వసూళ్లు చేయకుండా చర్యలు తీసుకోవాలని, నిరంతరం తనిఖీలు చేపట్టాలని డిఆర్వో ఆదేశించారు.

# కొత్త బోర్ పనులు ప్రారంభం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** బుచ్చయ్యయాపేట మండలం తైపురం గ్రామం లో గౌరవ శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ ఆదేశాలు తో జిల్లా జెడ్పీటీసీ లు ఫోరం అధ్యక్షులు దొండా రాంబాబు గారు జెడ్పీటీసీ నిధుల నుండి తైపురం గ్రామం లో రామాలయం వద్ద మరియు ఈబీసీ కాలనీ వద్ద త్రాగునీరు బోరు రిగ్గింగ్ వద్ద టెంకాయ కొట్టి ప్రారంబించారు. ఈ వేసవిలో త్రాగు నీరు ఇబ్బంది పడే తరుణం లో పేదలకు త్రాగు నీరు బోర్లు వేయండం ఈ ఏర్రవాయి ప్రాంతం ప్రజలు చేసుకున్న పుణ్యం జెడ్పీటీసీ రాంబాబు అభివృద్ధి విషయం లో పార్టీలకు అతీతంగా వుంటూ అభివృద్దే ధ్యేయం గా నిలిచి బుచ్చియ పేట మండలం ప్రజలకు అండగా నిలబడి మరింత సేవ దృక్పదం తో మెలుగుతానని మీ తోనే నాప్రయానం అని అన్నారు.రానున్న కాలంలో మరిన్ని సేవలు ఉపయోగించు కోవాలని తెలిపారు. కార్యక్రమం లో తై పురం గ్రామ సర్పంచ్ ముచ్చకర్ల శ్రీను,మాజి సర్పంచ్ డేగల అప్పారావు, బుదిరెడ్డి అ ప్పారావు,ఎక్స్ కోపరిటివ్ ప్రెసిడెంట్ ప్రకాష్ పంతులుగారు,గోపి సెట్టి శీను కే పీ.అగ్రహారం సర్పంచ్,కరక సర్పంచ్ యన్నం శెట్టి సత్యారావు,కరక ఎక్స్ సర్పంచ్ బి. రామ కృష్ణ,నాయుడు,చిట్టియ్య పాలెం సర్పంచ్ అబ్బాస్, నీల కంట పురం సర్పంచ్ పడాల నాగ భూషణం,కోయిల ఈశ్వర రావు చినప్పన పాలెం,కోరుకొండ అప్పలనాయుడు మండల సచివాలయం కన్వీనర్,రాజు గారు నీలకంఠ పురం,సీతయ్య పేట హై స్కూల్ చైర్మన్ బాబురావు తురకల పూడి హై స్కూల్ చైర్మన్ రాజారావు,కోయిల పల్లి సర్పంచ్ బుజ్జి, శ్రీనువాస్ భీమవరం తది తరులు పాల్గొన్నారు.

# రంజాన్ ప్రార్థనలలో పాల్గొన్న మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శారద నగర్ ఈద్గా వద్ద శనివారం జరిగిన ప్రార్థనలలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. గత రెండు సంవత్సరాలు కరోనా కారణంగా ప్రార్థనలు నిర్వహించుకోలేకపోయామని, ఈ సంవత్సరం అల్లా దయవలన రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించుకోగలుగు తున్నామని అన్నారు. అల్లా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, రాష్ట్రాన్ని చల్లగా చూడాలని, ప్రజలు మరింత సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు. కాగా ఈద్గాకు కాంపౌండ్ వాల్ కావాలని ముస్లిం సోదరులు చేసిన అభ్యర్థన మేరకు దానిని మంజూరు చేస్తున్నామని, వచ్చే రంజాన్ నాటికి కాంపౌండ్ వాల్ సిద్ధంగా ఉంటుందని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. ముస్లిం సోదరులకు ఏమైనా సమస్యలు ఉంటే అవి తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తారని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఎంపీ డాక్టర్ బి వి సత్యవతి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీపీ గొర్లి సూరిబాబు, వైసిపి అనకాపల్లి మండలం కార్యదర్శి భీశెట్టి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో జమ్మాన



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం లో ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్పాల్గొన్నారు.పర్యటనలో భాగముగా పార్వతీపురం 22 వ వార్డ్ పార్టీ ముఖ్య నాయకుల ఆహ్వానం మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ మండు టెండలో ప్రజలు నాయకులు హర్ష ద్వానాలతో హారతులు విజయ తిలకము దిద్దుతు ఆత్మీయంగా పలకరిస్తూ సాదర స్వాగతం పలుకుతూ ఘనముగా సత్కరిస్తు రాబోయే రోజుల్లో అత్యున్నత స్థాయిలో ప్రజా సేవలో కొనసాగాలని ఆశీర్వదించడం జరిగింది.విధముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పని తీరుపై జగనన్నే మా భవిష్యత్తు పేరుతో గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు మరియు వార్డ్ వాలంటీర్లుతో కలిసి నిర్వహించే మెగా ఉద్యమానికి నాంది పలికింది.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ అంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి సారధ్యంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు, సుపరిపాలన ద్వారా ప్రజలకు చేస్తున్న మేలును క్షేత్రస్థాయిలో గడప గడపకు వెళ్లి ప్రజలకు వివరించి ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి కృషిని అందరికీ తెలియజేసి రాబోయే రోజుల్లో ఈ అంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి గారే ఉండాలనే ఆకాంక్షతో పెద్ద ఎత్తున ప్రజలు 8296082960 మొబైల్ నెంబర్ కు మిస్డ్ కాల్ ఇవ్వడం జరుగుతుందని దీనిని చూసి కొంత మంది ప్రతిపక్ష నేతలు ఓర్వలేకపోతున్నారని ప్రజలకు వివరించడం జరిగింది,అదే విధముగా ఈ రాష్ట్రానికి ప్రస్తుతం జగనన్న ఎంత అవసరమో అనే దానిని ప్రజల వద్దకు వెళ్లి వివరించడం అనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం.భారతదేశములోనే ఏ ముఖ్యమంత్రి చెయ్యలేని విధముగా ఒక వినూత్న రీతిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, నేతలు, వైసీపీ శ్రేణులు ప్రజలతో మమేకమవుతు ప్రజల వద్దకు వెళ్ళి ప్రభుత్వ కార్యక్రమాలు పై ప్రజలకు అవగాహన కల్పించడం అనేది ఒక చారిత్రాత్మక ఘట్టంగా భావించడం అనేది నిజముగా గర్వించదగ్గ విషయము.ప్రతిపక్షాలు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడమే లక్ష్యంగా వైయస్ఆర్ సీపీ చేపట్టిన 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోందని వైసీపీ నేతలు ఏ ఇయిటికి వెళ్లినా ఆత్మీయ పలకరింపులు, ప్రభుత్వ పనితీరుపై ఎవరిని కదిపినా హర్షాతిరేకాలు మళ్లీ జగనన్నే సీఎం కావాలన్నది తమ ఆకాంక్ష అంటున్నారు. వైయస్ జగన్ ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ ఇంటి తలుపు, మొబైల్ ఫోన్‌కు వైఎస్ జగన్ ఫొటోతో కూడిన స్టిక్కర్‌లను ఇష్టంగా అతికించుకంటున్నారని ప్రజలకు తెలియజేస్తు వారి సమ్మతితో జగనన్నే మా భవిష్యత్ స్టికర్లను వారి ఇంటి ముంగిట అతికించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొల్లు వెంకట రావు జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు రంగుముద్రి శివ నరేంద్ర శ్రీనివాసరావు గాజాపు వెంకట నాయుడు అప్పల నాయుడు పెద్ద ఎత్తున ప్రజలు,యువజన నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొనడం జరిగింది.

# అనకాపల్లి జిల్లాలో పోలీసు దాడులు : అరెస్టులు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపిఎస్. ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు.

వి.మాడుగుల మండలం, తాటిపర్తి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పద బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా 85 కేజీల అక్రమ గంజాయి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి రవాణా చేస్తున్న 4గురు నిందితులను అరెస్టు చేసి, గంజాయిని, బొలెరో వ్యాన్ మరియు గంజాయి వాహనానికి పైలెట్ గా వస్తున్న మహేంద్ర యాక్సెంట్ కారు ను స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించిన వి.మాడుగుల పోలీసులు.

జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 6 కేసులు నమోదు చేసి, 6గురిని అదుపులోనికి తీసుకుని, 17 లీటర్ల నాటు సారా, 1 లీటర్ మద్యం ను స్వాధీనం చేసుకున్నారు.

ప్రచార వాహనం ద్వారా సబ్బవరం పీ.ఎస్ పరిధి తవ్వవానిపాలెం, పెదనాయుడుపాలెం మరియు అమృతపురం స్కూల్ విద్యార్థులకు మహిళా చట్టాలు ఫోక్సో మరియు దిశ యాప్ గూర్చి వీడియోలు ప్రదర్శించి అవగాహన కల్పిస్తున్న జిల్లా పోలీసులు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజా శాంతి కి భంగం కలిగించిన 44 మంది పై కేసులు నమోదు చేశారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన 22 మంది పై కేసులు నమోదు చేశారు.

ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న 80 మంది పై కేసులు నమోదు చేశారు.

ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై లి883లి కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.2,06,340/-లను విధించారు.

ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 8 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. ఇప్పటికే 5,10,156 మంది యాప్ డౌన్లోడ్ చేయించగా, 1,88,723 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు.

జిల్లా పోలీసులు బ్యాంక్, ఏటీఎం సెంటర్ల వద్ద గస్తీ నిర్వహిస్తూ, చోరీలను అరికట్టడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

జిల్లా పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించడం, వాహన తనిఖీలు, రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయడం, లాడ్జ్ లు, దాబా ల తనిఖీలు నిర్వహిస్తున్నారు.

గ్రామ దేవతల పండుగలు, తీర్థాలలో పోలీసులు బందోబస్తు నిర్వహిస్తూ, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించకూడదని గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్నారు.

పోలీసు అధికారులు రాత్రి గస్తీ లో సస్పెక్ట్ షీట్ హోల్డర్స్ ను తనిఖీ చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులను ఫిన్స్ పరికరంతో వేలిముద్రల ద్వారా నేరచరిత్ర తెలుసుకునేందుకు తనిఖీలు నిర్వహిస్తున్నారు.

మహిళా పోలీసులు తమ పరిధిలోని గ్రామస్తులకు, విద్యార్థులకు సైబర్ క్రైమ్స్, ఓటిపి ఫ్రాడ్స్, తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామని చెప్పి జరిగే మోసాల గూర్చి, నేరాలు నివారించేందుకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అవగాహన కల్పించడం మరియు ర్యాగింగ్, మహిళా చట్టాలు, దిశ యాప్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నారు.

పంచాంగం

ఆదివారం ౽౩-౦౪-౽౦౽౩
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం వసంత రుతువు
వైశాఖ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. తదియ ఉ. 08.00 |
| నక్షత్రం | : రోహిణి రా. 12.50 |
| వర్జ్యం | : సా. 04.29 ల 06.08 |




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607


# బీసీ సంఘాల సమావేశం



**కలెక్టరేట్, (విశాఖ సమాచారమ్):** ఈరోజు విశాఖ నగర కార్యాలయంలో బీసీ సంఘాల కోర్ కమిటీ సమావేశం జరిగింది ఈ సమావేశంలో విశాఖ సిటీ అధ్యక్షులు గొంప గోవిందరాజు మరియు స్టేట్ బీసీ సెల్ చైర్మన్ మూల వెంకటరావు స్టేట్ అధికార ప్రతినిధి వజ్జిపర్తి శ్రీనివాసరావు స్టేట్ బీసీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుత్తుల శ్రీనివాస్ గారు విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ చైర్మన్ పెద్దాడ గణ నాగపాణి, ఎస్సీ నాయకులు గాదం మహేష్ గారు కస్తూరి వెంకటరావు, పొట్లూరు శ్రీనివాస్, సౌత్ నాయకులు తోట వాసుదేవరావు, చెన్న అప్పారావు గారు గాజువాక నాయకులు గవర వెంకటరమణ రావు గారు దొమ్మేటి రమణ రావు, మాచిపాడు స్వర్ణ గారు ఉత్తర నియోజకవర్గ నాయకులు పెద్దాడ సుజాత గారు కోడిబాని పరదేశి గారు పప్పు సతీష్ కుమార్, ఈశ్వర రావు గారు సాయికుమార్ తదితరు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# కుమార్తె జన్మదినోత్సవానికి మజ్జిగ పంపిణీ



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ నాయుడు వెల్డింగ్ షాప్ వద్ద ఏర్పాటుచేసిన మజ్జిగ చలివేంద్రములో శనివారం బి గోపాలరెడ్డి(లెమన్ జ్యూస్) కుమార్తె భవ్య శ్రీ పుట్టినరోజు సందర్భంగా మజ్జిగ ధన సహాయం చేసి ప్రజలకు అందించారు. తన కుమార్తె పుట్టినరోజుకు ఒక మంచి ఆలోచన చేసిన గోపాలరెడ్డిని, చలివేంద్రం నిర్వాహకులను ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఋషి కొండ బీచ్‌లో సముద్ర కెరటాలలో చిక్కున్న ముగ్గురు యువకులను కాపాడిన లైఫ్ గార్డ్స్..

రాయపూర్ కి చెందిన ప్రభాత్ అదిల్,సిద్దార్ధ అదిల్,ఆశోక్ అదిల్ గా గుర్తింపు! **విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్)**

## మే 1 నుండి ప్రభుత్వ ఉద్యోగార్థులకు కామన్ కోచింగ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు , విద్యాలయాల ప్రవేశాలకు ఉపయోగపడేలా కామన్ కోచింగ్ ను మే 1 నుండి ప్రారంబించబోతున్నట్లు అల్లూరి స్టడీ సర్కిల్ నిర్వాహకులు కె.అభిమన్యు ప్రకటనలో తెలిపారు . 2 నెలల పాటు నిర్వహించే ఈ తరగతులు విద్యార్థులకు పోటీ పరీక్షలపై ప్రాథమిక అవగాహన కల్పిస్తుందన్నారు. విద్యాలయాల ప్రవేశ పరీక్షలలోను , కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలకు కామన్ గా ఉండే ఇంగ్లిష్ లాంగ్వేజ్ , అర్థమెటిక్ , రీజనింగ్ ,జి.కె, కరెంట్ అఫైర్స్ సబ్జెక్టులను బోధిస్తారని తెలిపారు . ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మరింత సమాచారం కొరకు దాబాగార్డెన్స్ లోని అల్లూరి స్టడీ సర్కిల్ కార్యాలయాన్ని లేదా 8008412798 కు పోన్ చేసి సంప్రదించాలన్నారు.

విశాఖ సమాచారమ్
ఆదివారం 23-04-2023

# "ప్రపంచ ధరిత్రి దినోత్సవం"

సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కనీసం హాని కలిగించ కుండా ఉంటే చాలు. ఇందుకోసం అవగాహన అవసరం. అటు పర్యావరణం, వాతావరణంతో పాటు ఇటు జీవన శైలిలోనూ మార్పులతో భూ పరిరక్షణపై అవగాహన కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతు న్నాయి. ఈ క్రమంలోంచి వచ్చిందే 'ప్రపంచ ధరిత్రి దినోత్సవం'.

1970 నుంచి ప్రారంభమైన ఈ దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా 175 కంటే ఎక్కువ దేశాల్లో ఏప్రిల్ 22 న ప్రపంచ ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. భూగోళంపై మన ప్రభావాన్ని తెలియజేయడం, అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని జరుపుతున్నారు. కొన్ని దేశాల్లో "ధరిత్రి వారం"ను నిర్వహిస్తున్నారు. భూమితో మానవాళికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు, ప్రచారంతో 'ధరిత్రి వారం'ని జరుపుతున్నారు.

ధరిత్రి పర్యావరణ పరిరక్షణకు పెద్దపెద్ద నిర్ణయాలు ఏమీ తీసుకోనక్కరలేదు. మన రోజువారీ అలవాట్లు, కార్యక్రమాల్లో కొన్నింటిని మార్పు చేసుకుంటే చాలు.

అవి తెలుసుకోండి.

1. చెట్లను పెంచుదాం, పచ్చదనాన్ని కాపాడుకొందాం
2. బయటికెళ్ళేందుకు సాధ్యమైతే కారును కాకుండా నడిచి వెళ్ళడం లేదా సైకిల్ ను ఎంచుకోండి
3. పలుమార్లు కారులో ప్రయాణించకుండా ఇతరులతో కలిసి పనులు పంచుకోండి
4. పర్యావరణ సానుకూల ఉత్పత్తులను ఉపయోగిం చండి. చెత్తను ఎప్పటికప్పుడు తొలగించండి
5. పునర్వినియోగానికి ఉపయోగపడే వాటర్ బాటిల్స్, బ్యాగ్‌లనే ఉపయోగించండి
6. అవసరం లేనప్పుడు విద్యుత్ బల్బులను ఉపయోగించద్దు
7. బిల్లులను తీసుకోవడం, కట్టడం ఆన్‌లైన్‌లోనే చేయండి
8. స్థానిక మార్కెట్‌లోనే షాపింగ్ చేయండి, స్థానికంగా దొరికే ఆహారాన్నే వినియోగించండి
9. సాధ్యమైనంత వరకూ రీసైక్లింగ్‌కు అవకాశం ఉండే వస్తువులనే ఉపయోగించండి
10. డిస్పోజబుల్ ప్యాకేజీలకు దూరంగా ఉండండి

మన ఇంట్లో, చుట్టుపక్కల పరిసరాల్లో భూగోళ పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా మానవాళి పురోగమన చర్యలకు తోడ్పడండి. ధరిత్రి పరిరక్షణకు స్ఫూర్తిని పెంచుకోండి.

# పరిశోధన ఫలితాలు గ్రామీణులకు చేరువ కావాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పరిశోధన ఫలితాలు గ్రామీణ ప్రాంతంలోని యువతి యువకులకు అందే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని ప్రొఫెసర్ కె కృష్ణమోహన్ రిజిస్టర్ ఆంధ్ర యూనివర్సిటీ తెలియజేశారు. డాక్టర్ ఎం సురేష్ మీనన్ పిడిఎఫ్ స్కాలర్ జర్నలిజం డిపార్ట్మెంట్ తన పరిశోధన పత్రాన్ని అంతర్జాతీయ సదస్సు ఉన్నత విద్యలో నూతన సదుపాయాలు సమర్పించిన తన ఛాంబర్ లో అభినందించారు ఈ సెమినార్ గురు అంగడి దేవ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మరియు ఎంపీటీసీ యునైటెడ్ కింగ్డమ్ యూకే అవార్డ్ స్ యునైటెడ్ కింగ్డమ్ సంయుక్తంగా సంయుక్తంగా నిర్వహించిన ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఐఎడ్యుకేషన్ పేరుతో జరిగిన అంతర్జాతీయ సమావేశంలో డాక్టర్ ఎం సురేష్ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ విధానంలో రూరల్ ప్రాంతంలోని యువతీ యువకులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని టెక్నాలజీ సదుపాయాలన్ని కూడా గ్రామీణ ప్రాంతంలో అభివృద్ధి చేయవలసిన అవసరముందని అదేవిధంగా ఇంటర్నెట్‌కు సదుపాయాలను గ్రామీణ ప్రాంతంలో ఉచితంగా అందజేయాలని ఈ సందర్భంగా తన సమర్పించిన పత్రంలో పేర్కొన్నారు అదేవిధంగా నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020 అమలు సక్రమంగా జరిగితే 2030 నాటికి 30% విద్య అంతా కూడా ఆన్‌లైన్ ద్వారా జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువతీ యువకులు టెక్నాలజీ (స్కిల్స్) నేర్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్ ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ కె కృష్ణమోహన్ పరిశోధన పత్రాన్ని సమర్పించిన డాక్టర్ ఎం సురేష్ అభినందనలు తెలియజేశారు.

# ఏయూతో కూర్మ ఐటి సొల్యూషన్స్ ఎంఓయూ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయంతో కూర్మ ఐటి సొల్యూషన్స్ సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఏయూ పాలక మండలి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఒప్పంద పత్రాలపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, కూర్మ ఐటి సొల్యూషన్స్ సిఈఓ పి.అప్పల నాయుడులు సంతకాలు చేసారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఆచార్య ఎస్.బాల ప్రసాద్, పి.అచ్యుత సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు. అవగాహన ఒప్పందంలో భాగంగా పర్యావరణ సంబంధంగా ఏయూ నిర్వహించే పలు పరిశోధన ప్రాజెక్టుల్లో అవసరమైన సాంకేతిక సహకారం కూర్మ ఐటి సొల్యూషన్స్ అందిస్తుంది.

# ఉచితంగా కంప్యూటర్ ఫండమెంటల్ కోర్స్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ మరియు టీవీ టూరిజం వారి ఆద్వర్యం లో ప్రముఖ దర్శకుడు జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ గారి పర్యవేక్షణలో ప్రపంచ ధరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 సందర్భంగా స్థానిక ఎంవీపీ కాలనీ లో సెక్టార్ 1 లో గల సంస్థ అడ్మిన్ ఆఫీస్ లో ప్రతి ఒక్కరికి ఉచిత కంప్యూటర్ ఫండమెంటల్ కోర్స్ కాన్సెప్ట్ కరపత్రిక ను నెట్ లో విడుదల చేసారు . ఈ సందర్భంగా దర్శకుడు మణి భూషణ్ మాట్లాడుతూ మానవాళి జీవనోపాధికి కంప్యూటర్ ఎన్నో విధాలుగా ఉపయోగపడుతూ ప్రతి ఒక్కరికి నిత్యం ఉపయోగించే వస్తువుగా ఆర్థిక భరోసాను కల్పిస్తున్నది, అలాంటి కంప్యూటర్ పై ఈరోజుకి కూడా ఎంతోమందికి కనీస అవగహన లేకపోవడం, ఎంతో మంది నిరుద్యోగులకు కంప్యూటర్ విద్య అందుబాటులో లేకపోవడం , చిన్నతనం నుండి కంప్యూటర్ విద్య పిల్లలకు నేర్పకపోవడం వలన కంప్యూటర్ పూర్తిస్థాయి వినియోగం పై సరైన చైతన్యం లేకపోవడం వలన ప్రతిభ కుంటుపడుతుంది . అందుకే ప్రతి ఒక్కరికి వయసుతో సంబంధం లేకుండా ఉచిత కంప్యూటర్ ఫండమెంటల్ కోర్స్ 15 రోజులపాటు శిక్షణ ఇవ్వడానికి తమవంతు కృషి చేస్తున్నామని, ఈ అవకాశం వినియోగించుకొని కంప్యూటర్ విద్యను అభ్యసించి , ఇతర పెయిడ్ ప్రొఫెషనల్ కోర్సులు సి , సిం౦ , ఎమ్మెస్ ఆఫీస్ , జావా , పైథాన్ , వెబ్ డిజైన్ , ఆండ్రాయిడ్ యాప్స్, ఫిలిం ఎడిటింగ్ , డిజిటల్ మార్కెటింగ్ , ఫోటోషాప్ , డి టి పి , హార్డ్ వేర్ , సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ , లైవ్ ప్రాజెక్ట్ ద్వారా ప్రతిభ కలిగిన తర్ఫీదును అందిస్తున్నాం . ఇప్పటివరకు ఎంతోమంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆనందం ఈ సేవా కార్యక్రమాన్ని విజయపథం లో నడిపిస్తుంది . చిన్నపిల్లలు , మహిళలు , విద్యార్థులు , సీనియర్ సిటిజన్స్ , ఎవ్వరైనా సరే కంప్యూటర్ నేర్చుకోవాలని ఉత్సాహం ఉంటె వెంటనే సమాచారం మరియు కోర్సు లో జాయిన్ అవ్వడానికి రిజిస్ట్రేషన్ కొరకు 9848418582 సంప్రదించాలని కోరారు. విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ సేవా సంస్థ చేస్తున్న ఈ కంప్యూటర్ శిక్షణ ఉద్యమం లో అందరు భాగస్వామ్యం అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీఈఓ సీతారామ స్వామి , హీరో నిర్మాత ఆదిత్యభూషణ్ , ఎడిటర్ నీరజభూషణ్ తదితరులు హాజరయ్యారు.

# కార్యకర్తలకు అండగా ఉంటా.. ఎమ్మెల్యే అదీప్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండల ఈ బోనంగి పంచాయతీ బొద్దపువానిపాలెం గ్రామంలో ఇటీవలే సర్జరీ అయిన వైకాపా కార్యకర్త గ్రామ యూత్ ప్రెసిడెంట్ కంచిపాటి భాస్కర ఆదిత్య తనయుడు తన్వేష్ ను శనివారం పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మీ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇస్తూ, ఎప్పుడు ఎటువంటి సహాయం కావాలన్నా తన నుంచి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైల వెంకట్ పద్మలక్ష్మి శ్రీనివాసరావు ,జడ్పిటిసి పిఎస్ రాజు ,మండల మాజీ అధ్యక్షులు బొద్దపు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్‌మెంట్ అమలు కోసం విద్యుత్ ఉద్యోగుల డిమాండ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** విద్యుత్ సంస్థల్లో కాంట్రాక్టు కార్మికలందరినీ క్రమబద్ధీకరించాలని, విద్యుత్ ఉద్యోగులందరికీ 45 శాతం ఫిట్ మెంట్ వెంటనే వేతన సవరణ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన. లక్ష్మణ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల సవరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్లుగా మార్పు చేసి కార్మికుల హక్కులను కాలరాసేలా చట్టాలను సవరించిందని మండిపడ్డారు. ట్రాన్స్ కో , జెన్ కో డిస్కమ్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ 163 జీవో ప్రకారం సీఎం జగన్ గతంలో ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు క్రమబద్ధీకరించాలన్నారు. వారికి పీఆర్సీ అమలు కావాల్సి ఉన్నప్పటికీ ఇంతవరకు అమలు చేయలేదని, 1999-2004 మధ్య నియమించిన ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ మార్పు చేసి పెన్షన్లు కల్పించాలని తెలిపారు. ఏపీ జెన్కో నెల్లూరు కృష్ణపట్నం దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ 2,400 మెగావాట్లను 25 ఏళ్ల లీజు పేరుతో రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందని, ప్లాంట్ నష్టాల్లో ఉందనే కుంటి సాకులు చెబుతూ అదానీకి కట్టబెట్టాలని ప్రభుత్వం చూస్తోందన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పీఆర్సీ ఏడు శాతం ఇవ్వడం, అక్కడి ఉద్యోగుల అంగీకారం మేరకే జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను తెలంగాణతో పోల్చుకుని పి ఆర్సీ ముందుకు పోకూడదని, తెలంగాణ, ఆంధ్ర ఉద్యోగులకు జీతభత్యాలలో చాలా వ్యత్యాసం ఉందని వివరించారు. అన్నీ దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లో విద్యుత్ ఉద్యోగులకు 45 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని లక్ష్మణ డిమాండ్ చేశారు.

# అరకులోయలో వడగళ్ల వాన



**అరకులోయ, (విశాఖ సమాచారమ్):** ఆంధ్ర ఊటీ అరకులోయలో భారీ వడగళ్ల వాన కురిసింది ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండతో వేడిని వెదజల్లిన వాతావరణం ఒక్కసారిగా మారి చల్లని గాలులతో వడగళ్ల వాన కురిసింది ఎండ వేడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు ఒక్కసారిగా చల్లని వాతావరణంగా మారి వర్షం కొరయడముతో ప్రజలు ఎంతో సంతోషంగా ఈ చల్లని వాతావరణాన్ని ఆహ్వానిస్తున్నారు అరకు వేల్లో వాతావరణం ఒకేరోజు మూడు కాలాలుగా కూడా మారుతూ ఉండడంతో ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు ఉదయం మంచి తో కూడిన వాతావరణం మధ్యాహ్నం ఎండ వేడితో కూడిన వాతావరణం సాయంత్రం వర్షంతో వాతావరణ మార్పులు చెందడం వల్ల ఇటు స్థానిక ప్రజలు పర్యాటకులు ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# బాబా ఆలయంలో రంజాన్ వేడుకలు



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** 'సబ్ కి మాలిక్ ఏక్ హై 'అనే షిరిడి సాయిబాబా మాటలనుఅనుసరించడంలో చినగదిలి నార్త్ షిరిడి సాయిబాబా ఆలయం ముం దుంటుంది. అన్ని మతాల పండుగలను ఆయా రోజుల్లో ఆనందంగా బాబా ఆలయంలో నిర్వహించడం ఆనవాయి తీగా వస్తుంది. హిందూ ముస్లిం క్రిస్టియన్ అన్ని మతాల పండుగలను కను విందుగా జరుపుకోవడం మతసామరస్యాన్ని చాటడం లో నార్త్ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ముందుంటుంది. హిందూ పండగలతోపాటు రంజాన్ క్రిస్మస్ వంటి వేడుకలను ఇక్కడ జరుపుకుంటుంటారు. ఈ ఏడాది రంజాన్ సందర్భంగా ఆరిలోవలో ఉన్న జహీరుద్దీన్ వారి స్నేహ బృందం, బంధు వర్గం శనివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. పోలమాంబ కాంప్లెక్స్ లో ఉన్న పోలమాంబ,షిరిడి సాయిబాబా, అయ్యప్ప స్వామి, సదాశివుడు, ఆంజనేయ స్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి అనంతరం కురాన్ పఠనం జరిపి, వారు అన్ని మతాలు,కులాల వారు ఐక్యతగా ఉండాలని ప్రార్థనలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ వానపల్లి అప్పారావు, ఇతర కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన పురోహితులు నగేష్ శర్మ ,ప్రభాష్ ,సిబిసిఐడి డి ఎస్ పి నాగేశ్వరి పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం ముస్లిం సోదరులు ఆలయంలో పేదల కు అన్నదానం జరిపారు. ముస్లీం సోద రులకు ఆలయచైర్మెన్ వానపల్లి అప్పా రావు, కార్మదర్శి ఆర్ ఏ పాత్రో శాలువ కప్పిప్పిక అందచేసినన్మా నించారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పవిత్రమైన రంజాన్ పర్వదినాన పట్టణ ప్రధాన కార్యదర్శి కొట్ని రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం పార్లమెంట్ కార్యాలయంలో మాజీ శాసన మండలి సభ్యులు అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ను ముస్లిం సోదరులందరూ మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ మనందరిలో సోదర భావాన్ని పెంపొంది మనలో కొత్త ఉత్సాహాన్ని నింపాలని ముస్లిం సోదరులందరికీ ఈద్ ఉల్ ఫితర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ముస్లిం సోదరులందరి కుటుంబ సభ్యులకు అల్లా కరుణ కటాక్షాలతో ఆనంద ఐశ్వర్యాలు లభించాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సందర్భంగా రంజాన్ తోఫా పేరుతో నిత్యవసర వస్తువులు పంపిణీ చేసి కుటుంబ సమేతంగా ఆనందంగా గడిపే వారనివారి కళ్ళల్లో ఆనందం కనబడేదని, వాటికి వైసిపి ప్రభుత్వం జగన్ రెడ్డి తిలోదకాలు ఇచ్చారని నాగ జగదీష్ అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు కుప్పిలి జగన్మోహన్ రావు పట్టణ ఉపాధ్యక్షులు బోడి వెంకట్రావు తెలుగు యువత నాయకులు షేక్ రియాజ్ సయ్యద్ షాజహాన్ సయ్యద్ సలీం పఠాన్ గౌస్ అహ్మద్ షేక్ మీరా సయ్యద్ గౌస్ ఇమామ్ షేక్ నాగూర్ షేక్ బాబు షేక్ అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి అభినందనలు

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 2022 సంవత్సరానికి గాను పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, స్వచ్ఛభారత్( హెల్దీ భారత్) విభాగంలో అనకాపల్లి జిల్లా దేశంలోనే రెండో స్థానంలో నిలిచింది. ఇందుకు సంబంధించిన ప్రధానమంత్రి ఎక్సలెన్సీ అవార్డును జిల్లా కలెక్టర్ అందుకుంటున్న నేపథ్యంలో దీనిపై మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ఈ పురస్కారం రావడం తమకు ఎంతో గర్వంగా ఉందని, ఇందుకు కారణం అయిన ఆరోగ్య శాఖ అధికారులను, సిబ్బందిని, జిల్లా యంత్రాంగాన్ని అభినందిస్తున్నానని చెప్పారు. విద్య, వైద్య రంగాలకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందుకు నిదర్శనమే ఈ పురస్కారం అని అన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని చూసి పెద్ద ఎత్తున పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయని చెప్పారు.

# రంజాన్ ప్రార్థనల్లో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని

మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే ఈ పండుగే రంజాన్ అని.. దానిలోని అంతరార్థాన్ని అర్థం చేసుకొని అందరూ సోదరభావంతో మెలగాలని ఏపీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. రంజాన్ సందర్భగా మున్సిపాలిటీ పరిధిలోని మసీదులో ముస్లిం సోదరులతో ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనదని ముస్లిం సోదరులు ఈ కాలంలో ఎంతో నిష్ఠతో, భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేస్తారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులను ఉద్దేశించి సందేశం అందించారు. అల్లా దీవెనలతో ప్రజలకు సుఖ, సంతోషాలు, సకల శుభాలు కలగాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.నెల రోజుల పాటు చేసిన ఉప వాసాలు, దీక్షలు ఫలించాలని అల్లా దయ అందరిపై ఉండాలని అన్నారు. ముస్లిం సోదరులు తమకు ఎప్పుడూ అండగా నిలిచారని.. మేము కూడా అండగా నిలిస్తామని ఈ సందర్భంగా స్పీకర్ పేర్కొన్నారు. ముస్లింల శ్రేయస్సు కోసం, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుందని గుర్తు చేశారు.మైనారిటీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని.. ఆ దిశగా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని తమ్మినేని పేర్కొన్నారు. మౌజాం,ఇమాంలకు గౌరవ వేతనం రాష్ట్ర సర్కార్ అందిస్తుందని గుర్తు చేశారు.ముస్లిం సోదరులకు, హిందూ సోదరులకు మధ్య ఉన్న అనుబంధం చాలా గొప్పదని పేర్కొన్నారు.క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం విశిష్టత అన్నారు. నెల రోజుల పాటు కఠోర దీక్షతో నిష్ఠగా అల్లాను ఆరాధిస్తూ అత్యంత క్రమ శిక్షణతో కూడిన ఆధ్యాత్మిక జీవనం కొనసాగించటం నిజంగా గర్వణీయమన్నారు.అల్లా కరుణ,



దయ, కృపతో ముస్లిం సోదర, సోదరీమణులు రక్షణ పొందాలని, కుటుంబ సభ్యులతో పాటు ఆనందాల నడుమ రంజాన్ పర్వదినాన్ని సంతోషంగా జరుపుకున్నారన్నారు. ముస్లిం స్నేహితులతో తనకు ఉన్న అనుబంధాన్ని స్పీకర్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల కోసం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అందరూ కలిసి కట్టుగా ఉండి సమైక్యత భావాన్ని చాటి చెప్పాలని పేర్కొన్నారు.అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జె కె వెంకబాబు, కూసుమంచి శ్యామ్ ప్రసాద్,బొడ్డేపల్లి రమణ మూర్తి,కుప్పిలి సత్యనారాయణ, బొడ్డేపల్లి రాజు,సాదు చిరంజీవి తదితర వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఎస్పీ విక్రాంత్ పాటిల్‌ను కలిసిన ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉమ్మడి విజయనగరం జిల్లా పూర్వపు ఓఎస్డి విక్రాంత్ పాటిల్ పార్వతీపురం మండలం జిల్లా ఎస్పీగా బాధ్యత స్వీకరించిన అనంతరం శుక్రవారం నాడు ఎస్పీ కార్యాలయంలో ఆయన్ను స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు ప్రజాప్రతినిధులు వైసీపీ సీనియర్ నాయకులతో కలిసి గౌరవ పూర్వకంగా కలుసుకొని పుష్ప గుచ్ఛాన్ని అందచేసి తమ జిల్లాకు వచ్చినందుకు స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. పార్వతీపురం మన్యం జిల్లా ప్రశాంతతకు మారుపేరుగా నిలుస్తుందని అటువంటి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరం అయిన శాంతిభద్ర పరిరక్షణ విషయంలో తనదైన శైలిలో ముందుకు సాగి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఎస్పీని కోరడం జరిగినది. అలానే ప్రభుత్వపరంగా, పరిపాలన పరంగా తమ పూర్తి మద్దతు ఉంటుందని జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు తన శాయశక్తులా కృషి చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, వైసీపీ సీనియర్ నాయకులు.

## ప్రధమ స్థానంలో నిలిచిన పార్వతీపురం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జగనన్నే మా భవిష్యత్తు ప్రచార కార్యక్రమం నిర్వహణలో రాష్ట్రంలో 175 నియోజకవర్గాలలో మొదటి స్థానంలో పార్వతీపురం నియోజకవర్గం నిలిచింది.

పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో ఏప్రిల్ 7వ తారీఖున ప్రారంభమైన "జగనన్నే మా భవిష్యత్తు" ప్రచార కార్యక్రమం ప్రారంభించగా నేటికీ రెండు వారాలు పూర్తి కావస్తున్నా తరుణంలో పార్టీ అధిష్టానం అందించిన సమాచారం మేరకు రాష్ట్ర వ్యాప్తంగా గల 175 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం నిర్వహణలో భాగంగా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో మన పార్వతీపురం నియోజకవర్గం నిలవడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేయడం జరిగినది.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు పార్వతీపురం నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ, వార్డులలోను కార్యక్రమాన్ని ప్రజల మధ్యకు తీసుకువెళ్లి నూటికి నూరు శాతం విజయవంతం చేసిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, సచివాలయంల కన్వీనర్లకు, గృహ సారథులకు, వాలంటీర్లకు, అభిమానులకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజే స్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందు కార్యక్రమాలలో కూడా పాల్గొని పార్వతిపురం నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన నియోజకవర్గంగా ఉండాలని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# పార్వతీపురం మన్యంలో జిల్లా మహాసభలు జయప్రదం చేయండి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లామహాసభలు జయప్రదం చేయండి. గ్రామాల్లో విస్తృత ప్రచారం చేస్తున్న సంఘం జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు పార్వతీపురం మన్యం జిల్లా వీరఘట్టం మండలం లో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ గేదెల గజేంద్రనాయుడు అధ్యక్షతన జరిగిన గ్రామ సమావేశానికి జిల్లా కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ప్రధమ మహాసభ పార్వతీపురంలో మే నెల 8,9 తేదీల్లో జరుగుతుందని రైతులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని రేగులపాడు పంచాయతీ రేగులపాడు, బొడ్లపాడు గ్రామం సభలు జరిగాయి. 25మందితో కమిటీ వేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా పొన్నాడ రామకృష్ణ,పొన్నాడ సుగుణాకర్ రావు, తమరాపు అప్పలనాయుడు వైస్ ప్రెసిడెంట్ అక్కుపల్లి రాము సహాయ కార్యదర్శి రౌతు అన్నాజీ కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. భూ సర్వేలో భాగంగా సర్వే జరిపి వండవ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూములు సాగు చేస్తున్న బొడ్లపాడు గ్రామం రైతులకు భూ సాగు హక్కు పత్రాలు మంజూరు చేయాలని సమావేశం తీర్మానం చేసింది. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమం చేస్తామని తెలిపారు.గ్రామంలో 21 మందితో కమిటీ వేసాం అందులో గ్రామ అధ్యక్షులుగా గొర్ల నారాయణరావు, కార్యదర్శిగా ముంజేటి శ్రీహరి రావు బద్రోతు దుర్గారావు సహాయ ఆ కార్యదర్శి,గేదెల గౌర్నాయుడు ఉపాధ్యక్షులు, మెరుగుల అన్నం నాయుడు కోశాధికారి లాగా కమిటీ ఎన్నుకోవడం జరిగింది.రైతు సంఘం నాయకులు పాలవలస రామినాయుడు కడగల సత్యమనాయుడు, గంటేడ ప్రసాదరావు, తమరాపు మల్లేశ్వరరావు, పొన్నాడ శంకరరావు. ఉత్తరావల్లి రాము, దాసరి వెంకటనాయుడు, బొత్స సీతమ్మ నాయుడు, మడపల శ్రీనివాసరావు, పొన్నాడ రామకృష్ణ తో పాటు పెద్ద ఎత్తున రైతులు హాజరయ్యారు.

## తోటపల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కింద ఇళ్ల స్థలాలు పంపిణీ



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మండలం అడ్డాపుశీల పంచాయతీ పిన్నింటి రామినాయుడు వలస గ్రామానికి చెందిన తోటపల్లి రిజర్వాయర్ నిర్వాసితులకు దశాబ్దారకాలంగా పెండింగ్లో ఉన్న ఇలపట్టాల పంపిణీ స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు చొరవతో నేటికీ వాస్తవ రూపం దాల్చడం జరిగినది. పిఎన్ఆర్ గ్రామానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద పంచాయతీ పరిధిలో ఇల్ల పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయగా శుక్రవారం నాడు ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు లాటరీ విధానంలో ఇళ్ళ స్థలాలను పంపిణీ చేయడం జరిగినది. ఇంకా అర్హులు ఎవరైనా మిగిలి ఉంటే వారందరికీ కూడా ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నిర్వాసితులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, ఎంపీటీసీ ఎస్ కృష్ణ, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, సీనియర్ నాయకులు బలగ నాగేశ్వరరావు, వైసిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంతి నికేతన్ అధ్వర్యంలో చలివేంద్రం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వేసవి తీవ్రత దృష్ట్యా పూడిమడకరోడ్డు లో ఉన్న ప్రశాంతి నికేతన్ స్కూల్ ఆవరణలో స్కూల్ కరస్పాండెంట్ డివి.శ్రీనివాసరావు చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా దాహార్తులకు మజ్జిగ , మంచినీరు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అగనంపూడి స్కూల్ కొరెస్పాండంట్.డి . చంద్రశేఖర్ , స్కూల్ ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


Flu Alert H3N2 ఇన్ఫ్లూయెంజా



- కోవిడ్-19లాగా ఉంటుంది.
- ప్రస్తుతం ఇండియాలో ఎక్కువగా ఉంది. ఇన్ఫ్లూయంజా-ఎ సబ్‌టైప్ H3N2

లక్షణాలు

- గొంతునొప్పి
- జ్వరం 3-5 రోజులు
- దగ్గు 3 వారాలు
- ఆయాసం (కొద్దిమందిలో)
- చలి, వాంతులు, ముక్కుకారడం, తుమ్ములు



తీసుకోవాల్సిన జాగ్రత్తలు చేయవలసినవి :

- హ్యాండ్‌వాష్
- ఫేస్‌మాస్క్
- గుంపులకు దూరంగా ఉండాలి.
- తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు చేయి అడ్డం పెట్టుకోవాలి
- ఎక్కువ నీరు తాగాలి.
- జ్వరం, ఒళ్ళు నొప్పులు ఉంటే పారాసెటమాల్ ట్యాబ్లెట్లు వేసుకోవాలి.




చేయకూడనివి

- షేక్‌హ్యాండ్ ఇవ్వరాదు.
- పబ్లిక్‌లో ఉమ్మివేయరాదు.
- యాంటిబయాటిక్స్ & మెడిసిన్ డాక్టర్‌ని సంప్రదించిన తర్వాత తీసుకోవాలి.

జాగ్రత్తలు తీసుకుందాం... ఆరోగ్యంగా ఉందాం...

జనవిజ్ఞాన వేదిక (ఆం.ప్ర) - ప్రొద్దుటూరు

ఫోన్స్:9705432038,7000164898,8885834586


# రాష్ట్ర ప్రజల సంక్షేమం జగన్ పాలనతోనే సాధ్యం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా రాష్ట్ర ప్రజలకు మంచి సంక్షేమం జరగాలన్న అది ఒక్క వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన తోనే సాధ్యపడుతుందని 74వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నే మా భవిష్యత్తు జగనన్నే మా నమ్మకం అనే కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆదేశాల మేరకు 74వ వార్డు కార్పొరేటర్ వంశీరెడ్డి వార్డు పరిధి దయాల్ నగర్ లోవ ప్రాంతంలో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వాటి ప్రయోజనాలను ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా వంశీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నప్పటికీ అలాగే కరోనా లాంటి విపత్తు సమయంలో కూడా ఎన్నికల సమయంలో హామీలిచ్చిన నవరత్నాల పథకాలలో ఏ ఒక్కటి కూడా ఆపకుండా ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలను అందించి ప్రజల కళ్ళల్లో ఆనందాలు నింపిన నాయకుడు మన సీఎం జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. 2024 ఎన్నికలలో కూడా మన రాష్ట్రానికి మళ్ళీ సీఎంగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని దానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎస్ వై నాయుడు, గృహసారథులు, కన్వీనర్ లు, సచివాలయ సిబ్బంది, వాలంటరీలు, గ్రామ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, వార్డు ప్రజలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉరుములు తో కూడిన భారీ వర్షం



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో మేజర్ పంచాయతీ కొత్తకోట గ్రామం లో మరియు పరిసర ప్రాంతలలో భారీ గాలులు, ఉరుములు తో కూడిన భారీ వర్షం కురిసింది. వేసవి తాపం తో ప్రజలు, పశుపక్షాదులు ఇప్పటికే ఎండ వేడికి ఇప్పటికే ఇబ్బంది పడుతున్నారు. ఈ సమయంలో సాయంత్రం 3:30 నిముషాలు ప్రాంతం నుండి కూడా భారీ ఈదురు గాలులు విచాయి. గాలులు తో పాటు ఉరుములు తో కూడిన భారీ వర్షం పడింది. ఈ భారీ గాలులు కీ మామిడి కాయలు,జీడీ పిక్కలు గాలికి కిందన పడ్డాయాని మరికొన్ని రోజుల్లో కొద్దాం అనే లోపు ఇలాగ జరిగిందని ఈదురు గాలులు మూలంగా జీడీ, మామిడి పంట నష్టం జరిగిందని రైతులు తెలిపారు. వేసవి లో వేడి గాలులు తో ఇబ్బంది పడుతున్న ప్రజలు కీ ఈ వర్షం కొంత ఉపసమనం దొరికినట్టు ఉందని ప్రజలు తెలిపారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ఇఫ్తార్ విందు కార్యక్రమం ఘనంగా జరిగింది. మైనారి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్ర వారం స్థానిక శ్రీ వేంకటేశ్వర కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్ ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రేమ, దయా, దాతృత్వానికి రంజాన్, ముస్లిం మతం ప్రతీక అన్నారు. అన్ని మతాల సౌభ్రాతృత్వంతో సుఖంగా జీవనం సాగిస్తున్నామని ఆయన చెప్పారు. అన్ని మతాలు శాంతిని ప్రభోదించడంతో సమైక్యత ఉందని చెప్పారు. మునిసిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి లోచర్ల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో షేక్ షఫీ, షేక్ జలాల్, సయ్యద్ ఇబ్రహీం, ఎం. డి.ఫారుక్ ఖాన్, షేక్ అబ్బు, మైనారిటీ సంక్షేమ శాఖ పర్యవేక్షకులు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఇళ్లకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి

**పార్వతీపురం/సీతంపేట, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లాలో రాష్ట్ర విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ గురు, శుక్రవారాలు విస్తృతంగా పర్యటించారు. గురు వారం రాత్రి జిల్లాకు చేరుకున్న ముఖ్య కార్యదర్శి వెంటనే క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లారు. వీరఘట్టం మండలం రేగులపాడు కేజీబీవీని తనిఖీ చేశారు. 8వ తరగతి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేయలేదని గుర్తించారు. అధికారులను దీనిపై ప్రశ్నించారు. శుక్రవారం సీతంపేట, భామిని మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. సీతంపేట మండలం మర్రిపాడు ఎంపీపీ పాఠశాలను పరిశీలించారు. సీతంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను పరిశీలించిన ముఖ్య కార్యదర్శి 8వ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల నోట్ పుస్తకాలను తనిఖీ చేశారు. మ్యాథమేటిక్స్ సిలబస్ పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. "ట్యాబ్"లు ఉపయోగిస్తున్నారా ? అని అడిగారు. ఉపాధ్యాయులు బాగా బోధిస్తున్నారా ?అని అడిగారు. పాఠశాలలో నాడు నేడు పనులు పూర్తి కాకపోవడంపై ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. మర్రిపాడు ఎంపీపీ పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో సగం మంది విద్యార్థులు బెంచీల మీద, సగం మంది విద్యార్థులు నేల మీద కూర్చోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. వర్క్ బుక్ రాయకపోవడం, సిలబస్ పూర్తి చేయకపోవడం వంటి అంశాలను గమనించారు. విద్యాబోధనలో లోపాలు ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. విద్యా బోధన సక్రమంగా ఉండాలని ఆయన అన్నారు. జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా పంపిణీ చేయాల్సిన చెక్కీల గడువు తేదీ ముగియడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల్లో జీతాలు తీసుకుంటూ పర్యవేక్షణ ఎందుకు చేయట్లేదని ఎంఈవోను ప్రశ్నించారు. ఇంత వరకు ఎన్ని పాఠశాలలు తనిఖీ చేశారు? డీఈవో కి ఎన్ని నివేదికలు సమర్పించారో చూపించాలని అడిగారు. పాఠశాలలో త్రాగునీరు ప్లాంట్ పనిచేయకపోవడంపై సచివాలయం వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లను ప్రశ్నించారు. త్రాగునీరు ప్లాంట్ పనిచేయకపోతే కంపెనీ యాజమాన్యానికి ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నించారు. మరల 15 రోజుల్లో జిల్లాకు వస్తానని, అప్పటికి అన్ని సమస్యలు పరిష్కారం కావాలని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవాలని ఆర్జేడీ జ్యోతి కుమారి కి ఆదేశించారు. భామిని జూనియర్ కళాశాలలో నాడు నేడు పనులను పరిశీలించారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. తరగతి గదుల్లో పనులు ఎందుకు ప్రారంభం చేయలేదని ఇంజనీరింగ్ అధికారులను ప్రశ్నించారు. కళాశాల ప్రహరీగోడ కాకుండా తరగతి గదుల్లో పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జూన్1వ తేది నాటికి కళాశాలలో అన్ని పనులు పూర్తి కావాలని ఇంటర్మీడియట్ ఆర్జేడీ శారదా కు ఆదేశించారు. భామిని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యార్థుల పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థుల వర్క్ బుక్ లు పూర్తి స్థాయిలో రాయించకపోవడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. భామిని కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి వారితో మాట్లాడారు.వీరఘట్టం మండలంలోని రేగులపాడు కేజీబీవీ సందర్శించిన సమయంలో అక్కడ విద్యా సంవత్సరం ఆఖరి



వరకు పుస్తకాలు ఇవ్వకపోవడంపై డీఈవో ఎస్ డి వి రమణ, కేజీబీవీ ప్రిన్సిపాల్ రోహిణి, వీరఘట్టం ఎంఈఓ పి.కృష్ణమూర్తి, అసిస్టెంట్ జి సి డి ఓ రోజా రమణి లను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. సీతంపేట మండల ఎంఈవో ఆనందరావు, మర్రిపాడు ఎంపీపీ పాఠశాల హెచ్ ఎం రామి నాయుడు, భామిని జడ్పీ ఉన్నత పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుడు రాంబాబులను సస్పెన్షన్ చేస్తున్నట్లు తెలిపారు. భామిని జడ్పీ ఉన్నత పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుడు సిలబస్ పూర్తి చేయకపోవడం, విద్యార్థులతో వర్క్ బుక్ రాయించకపోవడం వంటి కారణాలతో ఆయనని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, ఐటిడిఎ పీవో కల్పన కుమారి, సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, ఇంటర్మీడియట్ ఆర్జేడీ శారద, డీవిఈవో మంజుల వీణ, శ్రీకాకుళం డీఈవో తిరుమల చైతన్య, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ మురళి, డీడీ నగేష్, ఓఎస్డీ ఎడ్యుకేషన్ యుగంధర్, పార్వతీపురం మన్యం డీడీ సూర్యనారాయణ, పీఆర్ డీఈ కిషోర్, ఏటీడబ్ల్యువోలు, పీఎమ్మార్సీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# చిరు ధాన్యాలను ప్రోత్సహించాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** చిరు ధాన్యాలను ప్రోత్సహించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు వాకాడ నాగేశ్వర రావు అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్షా సమావేశం కలెక్టర్ సమావేశ మందిరంలో శుక్ర వారం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వర రావు మాట్లాడుతూ చిరు దాన్యాల పై అవగాహన కల్పించాలని కోరారు. ఇప్పటికే 126 క్వింటాళ్ల విత్తనాలు జిల్లాకు కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇన్ ఛార్జ్ జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ ఎకరానికి సాగు నీరు అందాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు అన్ని వివరాలు పూర్తి స్థాయిలో అందించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, వ్యవసాయ శాఖ అధికార్లు, సభ్యులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందించిన పార్వతీపురం ఎమ్మెల్యే



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రంజాన్ పండుగను పుర స్కరించుకుని వరుసగా 5వ ఏట తన నియోజకవర్గం ముస్లిం మహిళలకు తన సొంత ఖర్చులతో "తోఫా" అందచేసి శుభాకాం క్షలు తెలియజేసిన ఎమ్మెల్యే అలజంగి జోగారావు 'రంజాన్ పండుగ 'మానావాళికి హితాన్ని బోధిస్తుంది అని ముస్లింలు

**అత్యంత పవిత్రంగా జరుపుకునే "రమదాన్"**

పండుగ సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది అని, ముస్లింలు చాంద్రమాన కేలండర్ను అనుసరిస్తారు అని, చాంద్రమానాన్ని అనుసరించేఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల "రమదాన్",దీనిని ముస్లిం లు అత్యంత పవిత్రమైనదిగా భావిస్తారు అని ఎమ్మెల్యే పార్వతీపురం నియోజకవర్గం కేంద్రంలో ముస్లిం సోదర సోదరీ మణులు అందరితో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసం గా పిలవబడే రమదాన్ మాసంలో దివ్య ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భ వించడమే అని క్రమశిక్షణ, దాతృ త్వం , ధార్మిక చింతనల కలయికే"రమదాన్" మాసం అని ఎమ్మెల్యే తెలుపుతూ అందరూ పవిత్ర మాసంలో ఎంత పవిత్రంగా ఉపవాసం ఉంటూ దీక్షతో చేసిన పండుగలు అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరు తమ దాతృత హృదయాన్ని చాటుకొని కలిగిన వారు లేనివారికి సహాయం చేయాలని సూచించారు.అనంతరం ఈ రంజాన్ మాసంలో ప్రతి ఏడాది ముస్లిం మహిళలందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా తోఫా ప్రధానం చేయడం ఆనవాయితీగా వస్తున్న క్రమంలో ఈ ఏడాది కూడా నియోజకవర్గ పరిధిలో గల ముస్లిం మహిళలందరికీ కూడా ఎమ్మెల్యే సొంత నిధులతో ఒక్కొక్కరికి చీర మరియు పండక్కి కావల్సిన సామాన్లు కొనుక్కునేందుకు 500 రూపాయలు చొప్పున మహిళలందరికీ ఎమ్మెల్యే చేతుల మీదుగా తొఫా అంద చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారితో పాటు వైసీపీ సీనియర్ నాయకులు ముస్లిం మత పెద్దలు సఫీ, జలాల్, కో అప్షన్ సభ్యులు మహమ్మద్ గౌశ్యా భేగమ్, ఏఎంసి షేక్ శకీనా జానీ, కో అప్షన్ ఎంపీటీసీ షేక్ జానీ, మత పెద్దలు, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మాత, శిశు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం



**పార్వతీపురం పట్టణం, (విశాఖ సమాచారమ్):** వ్యాధినిరోధక టీకా నిర్వహణ మార్గ దర్శకాలను టీకా కార్యక్రమంలో వైద్య సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి(డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన శనివారం పట్టణంలో 22, 23 వార్డుల్లో చిన్నారుల టీకా కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు.వ్యాక్సిన్ ప్రారంభించిన సమయాన్ని, వివిఎమ్(శీతోష్ణ స్థితి) వయల్ పై పరిశీలించారు. అర్హుల జాబితా, అత్యవసర మందుల కిట్, హబ్ కట్టర్ , ఉపయోగించిన సిరంజీలు, ఆర్సిహెచ్ రిజిష్టర్స్, టీకా కార్డుల్లో తారీఖులు, మాతా, శిశు ఆరోగ్య కార్యక్రమాల పై అవగాహన కల్పించే పోస్టర్లు, బ్యానర్లు, టీకా కార్యక్రమం జరుగుచున్న ప్రదేశంలో వెంటిలేషన్ స్థితిని మొదలగు ఆవశ్యకమైన అంశాలను పరిశీలించారు అదేవిధంగా సిబ్బంది చిన్నారులకు, గర్భిణీలకు టీకా వేస్తున్న విధానాన్ని నిశితంగా పరిశీలించి, నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లిదండ్రులతో మాట్లాడి టీకా గడువు తేదీలను సిబ్బంది తెలియ జేస్తున్నదీ, లేనిదీ అడిగారు. టీకా కార్డులను భద్రపరచుకోవాలని, వేసవి కాలంలో పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డిఐఒ జగన్మోహనరావు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బి. పుష్ప , ఏఎన్ఎమ్ లు ఉమా మహేశ్వరి, విజయ, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోమవారం ఎస్.టి కమీషన్ చైర్మన్ పర్యటన



**శ్రీకాకుళం:** రాష్ట్ర షెడ్యూల్డు తెగల కమీషన్ చైర్మన్ కుంభా రవిబాబు ఈనెల 24న జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన జారీచేశారు. ఏప్రిల్ 24వ తేది ఉదయం 08.30 గం.లకు విశాఖపట్నం నుండి బయలు దేరి ఎచ్చెర్లలోని డా. బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంకు చేరుకుంటారు. ఉదయం 10.40గం.ల నుండి మధ్యాహ్నాం 01.30గం.వరకు విశ్వవిద్యాలయం అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. అక్కడ నుండి బయలుదేరి కలెక్టరేటుకు చేరుకోనున్న ఆయన మధ్యాహ్నాం 03.00గం.ల నుండి సాయంత్రం 06.00గం.ల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో పాల్గొంటారు. సమావేశం అనంతరం విశాఖపట్నంకు బయలుదేరి వెళతారని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

# స్విమ్మింగ్ ప్రియులకు శుభవార్త - అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఆధునీకరణ



**విజయనగరం:** నగరంలోని స్విమ్మింగ్ ప్రియులకు శుభవార్త... కంటోన్మెంట్ ప్రాంతంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో గతంలో నిర్మించిన స్విమ్మింగ్‌పూల్ ఆధునిక వసతులతో తాజాగా మళ్లీ స్విమ్మర్లకు ఆహ్వానం పలుకుతోంది. మరమ్మత్తులు, ఆధునీకరణ పనుల కోసం ఈ స్విమ్మింగ్ పూల్ గత కొంతకాలంగా మూసివేశారు. దీని నిర్వహణ బాధ్యతలను ప్రైవేటు సంస్థకు అప్పగించిన తర్వాత ఆ సంస్థ రూ.28 లక్షలతో దీనిని ఆధునీకరించి మరిన్ని వసతులతో సిద్ధంచేసింది. వేసవిలో స్విమ్మింగ్ నేర్చుకునేందుకు ఆసక్తి కనబరిచే బాలబాలికలు ఇతరులకు, సాధన చేసేవారికి ఈతకొలను అందుబాటులోకి రావడంతో ఇది ఎంతో ఉపయోగపడనుంది. రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోలగట్ల వీరభద్రస్వామి శనివారం ఆధునీకరించిన ఈతకొలనును ప్రారంభించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో క్రీడాకారులను ప్రోత్సహించి, వారికి అవసరమైన వసతులు కల్పించేందుకు సిద్ధంగా వున్నామని చెప్పారు. అన్ని రంగాలతో పాటు క్రీడారంగాన్ని కూడా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వున్నారని, అందులో భాగంగానే అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలతో నగరంలోని అన్ని స్టేడియంలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ లలో వసతుల కల్పనకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రాజీవ్ స్టేడియంలో రాత్రివేళల్లో నడకకు వీలుగా లైట్లు ఏర్పాటు చేయించామని, రానున్న రోజుల్లో క్రీడాకారులకు ఎలాంటి వసతులు కావాలన్నా కల్పించేందుకు సిద్ధంగా వున్నామని చెప్పారు. ఇక్కడి స్విమ్మింగ్ పూల్ లో శిక్షణ పొందిన బాలబాలికలు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఎంతగానో రాణించారని డిప్యూటీ స్పీకర్ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఎందరో స్విమ్మర్లను తీర్చిదిద్దేందుకు ఈ అక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ దోహదపడగలదని ఆకాంక్షను వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో సెట్విజ్ సి.ఇ.ఓ. రాంగోపాల్, వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాండ్రాపును పరామర్శించిన అలజంగి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు ఆత్మ చైర్మన్ యాండ్రాపు తిరుపతిరావు ఇటీవల అనారోగ్య కారణంగా విశాఖపట్నంలో శస్త్రచికిత్స చేయించుకొని తన స్వస్థలం పార్వతీపురం మండలం, కవిటిభద్ర గ్రామంలో విశ్రాంతి తీసుకుంతుండగా విసయాన్ని తెలుసుకోన్న స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు శనివారం మధ్యాహ్నాం మండల ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి కవిటిభద్ర గ్రామం వెళ్లి ఆత్మ చైర్మన్ ను, వారి సతీమణి సర్పంచ్ యండ్రాపు ఉషారాణి లను పలకరించి పరామర్శించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అకస్మాత్తుగా వచ్చిన అనారోగ్య సమస్య కారణంగా అత్యవసరంగా వైజాగ్ లో సమయానికి చికిత్స జరిగిన ఫలితంగా పెద్ద అపాయం ఏమీ జరగలేదు అని, మరీ కొన్ని రోజులు పాటు విశ్రాంతి తీసుకుంటే అంతా నయం అయిపోతుంది అని డాక్టర్స్ తెలిపారు అని చైర్మన్ తెలుపగా ఎమ్మెల్యే జరిగిన విసయానికి చింతిస్తూ జాగ్రత్తగా ఉండమని, అంతా నయం అయ్యాకనే బయటకు రావాలని సూచిస్తూ వారి కుటుంభానికి ఆత్మస్తర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శలో ఎమ్మెల్యేతో పాటు మండల పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, ఎంపీపీ ప్రతినిధి మజ్జి శేఖర్, జెడ్పీటీసీ ప్రతినిధి బలగ నాగేశ్వరరావు, ఎంపీటీసీ బంకూరు రవికుమార్, సర్పంచ్ జక్కు ప్రవీణ్ కుమార్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** మండలంలో ఎండలు మెండుగా కాస్తున్న కారణంగా ఉపాధి కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో కవగుంట గ్రామంలో శనివారం ఉపాధి కూలీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండలు తీవ్ర ప్రతాపం చూపిస్తున్న కారణంగా ఉదయాన్నే తొందరగా ఉపాధి పనులను ప్రారంభించుకొని ఎండకు ముందు మీకు అప్పగించిన పనిని పూర్తిచేసుకుని ఎండ దెబ్బ తగలకుండా ఒక ప్రణాళిక ప్రకారం పనులను చేసుకోవాలని తెలిపారు. అయితే ప్రభుత్వం నిర్దేశించిన రోజు వారి వేతన కూలి 272 రూపాయలకు తగిన పనినీ ఒక ప్రణాళిక ప్రకారం గ్రూపు సభ్యులు పూర్తి చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్క కూలికి ప్రభుత్వ నిర్దేశించిన 272 రూపాయలు ప్రతి ఒక్కరికి వచ్చే విధంగా చూడాలన్నారు. ఇంటి దగ్గర నుంచి వచ్చినప్పుడు మంచినీటి బాటిల్స్ అందరూ తప్పనిసరిగా తెచ్చుకోవాలన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం కూలీలు ఏ ఒక్కరు వలస బాట పట్టకూడదన్న ఉద్దేశంతో మన గ్రామంలోనే ఇతర ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకునే డబ్బు కంటే ఎక్కువ డబ్బును మన కుటుంబ సభ్యులు అందరూ పనిచేసుకొని ఎక్కువ తెచ్చుకునే విధంగా ప్రభుత్వం వేతన కూలీని పెంచిందన్నారు .దానిని ఉపాధి కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇది ఎలా ఉండగా పలువురు కూలీలు వేసవికాలం దృశ్య కూలీలందరికీ ప్రతిరోజు మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ,ప్రాథమిక మెడికల్ కిట్టు, మొదలగు మినిమం సౌకర్యాలను కల్పించాలని పలువురు ఉపాధి కూలీలు సర్పంచి దృష్టికి తీసుకు వచ్చారు. దానికి స్పందించిన సర్పంచ్ ఉన్నత స్థాయి అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా గత ఏళ్ల క్రితం గుణపాలు, పారాలు ఇవ్వడం జరిగిందని మరల తిరిగి గుణపాలు లేని వాళ్ళందరికీ గుణపాలు, పారలు ,గిన్నెలు ,మొదలగు సామాగ్రిని ప్రభుత్వమే అందజేయాలన్నారు. ఎందుకంటే ఈ ప్రభుత్వంలో కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న తరుణంలో ఉపాధి కూలీలకు అవసరమైన పనిముట్లను కూడా అందజేస్తే ఎంతో ఉపయోగపడుతుందనీ పలువురు కూలీలు సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.

# వేసవిలో జొన్న అంబలి, వేడిని తగ్గిస్తుంది, హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది



వేసవి ఉష్ణోగ్రతలు విపరీతంగా నమోదవుతాయి. ఎర్రటి ఎండలకు ఆరోగ్యం అతలాకుతలం అవుతుంది. కొద్ది సేపు అలా బయటకు వెళ్లొస్తే ఎక్కడలేని నీరసం ఆవహిస్తుంది. ఒంట్లోని ఎనర్జీ అంతా కోల్పోయి డీలా పడిపోతాం.

ఎర్రటి ఎండలకు ఇంటి నుండి బయటకు వెళ్లొద్దని చాలా మంది చెబుతారు. కానీ ఇంట్లో కూర్చుంటే పనులు ఎలా అయ్యేది. ఎంత ఎండలు కొట్టినా తప్పనిసరిగా బయటకు వెళ్లాల్సిందే అనుకుంటే జాగ్రత్తలు పాటించడం తప్ప చేయాల్సిందేముంటుంది.

ఎండల నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నా, ఈ వేసవిలో నీరసించి పోకుండా ఉండాలన్నా జొన్న అంబలి తాగాలని పెద్దలు చెబుతుంటారు. వేసవిలో జొన్న అంబలి తాగడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

జొన్నల్లో ఉండే పోషకాలు: కాల్షియం ఐరన్ ఫాస్పరస్ ఫైబర్ సహా జొన్నల్లో ఇంకా చాలా పోషకాలు పుష్కలంగా ఉంటాయి.

జొన్న అంబలి వల్ల శరీరంలో వేడి తగ్గుతుంది జొన్న అంబలి తాగడం వల్ల నీరసం, బలహీనత పోతాయి. ఎముకలు దృఢంగా తయారవుతాయి. రక్తహీనత సమస్య తొలగిపోతుంది జొన్న అంబలి తాగడం వల్ల జీర్ణ శక్తి మెరుగుపడుతుంది మలబద్ధకం సమస్యలు ఉత్పన్నం కావు. బరువు తగ్గాలనుకునే వారికి మంచి మార్గం దీని వల్ల శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తొలగిపోతుంది గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది షుగర్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి జొన్న అంబలి తాగడం వల్ల కండరాలు దృఢంగా తయారవుతాయి.

జొన్న అంబలి తయారు చేసే విధానం: ముందుగా ఒక గిన్నెలో ఒక కప్పు జొన్న పిండిని తీసుకోవాలి. అందులో మూడు గ్లాసుల నీళ్లు పోసుకుని ఉండలు లేకుండా కలుపుకోవాలి. జొన్న పిండి పలుచగా ఉండేలా బాగా కలుపుకోవాలి ఈ గిన్నెను స్టవ్ పై పెట్టి బాగా మరిగించుకోవాలి. స్టవ్ మీద పెట్టి మరిగించుకునే సమయంలో ఉండలు కట్టకుండా, అడుగు అంటకుండా బాగా కలుపుతూ ఉండాలి. పలుచగా ఉన్న ఆ మిశ్రమం క్రమంగా చిక్కగా తయారవుతుంది. ఆ తర్వాత గ్లాసులోకి తీసుకుని తాగడమే. ఇందులో కొద్దిగా మిరియాల పొడి, నిమ్మరసం, కారం వంటివి వేసుకుంటే రుచిగా ఉంటుంది.

ఇలా చేస్తే రుచి అద్భుతంగా ఉంటుంది: జొన్న అంబలిని రోజంతా ఎప్పుడైనా తాగొచ్చు. అయితే రాత్రి చేసుకుని పక్కన పెట్టుకున్న జొన్న అంబలిని ఉదయం తీసుకుంటే బాగుంటుంది. సాయంత్రం తాగాలనుకుంటే ఉదయమే తయారు చేసి పెట్టుకోవడం వల్ల సాయంత్రం లోపు రుచి మెరుగుపడుతుంది. తయారు చేసి పెట్టుకున్న జొన్న అంబలిని మట్టి పాత్రలో పోసుకుని దాని చుట్టూ గుడ్డ చుట్టి సహజంగా చల్లబడనివ్వాలి. ఇలా కొద్దిసేపు పక్కన ఉంచిన జొన్న అంబలి చాలా టేస్టీగా ఉంటుంది. ఈ వేసవిలో ఆరోగ్యంగా ఉండేందుకు జొన్న అంబలిని ప్రయత్నించండి. ఆరోగ్యానికి ఆరోగ్యం, రుచికి రుచి ఉంటుంది.

# వేసవిలో జుట్టు జిగట ఉందా?ఈ 5 లో ఏ ఒక్కటీ జుట్టుకు అప్లై చేస్తే చాలు..జుట్టు అందంగా..సిల్కీగా మారుతుంది

మన తల వెంట్రుకలు మన అందానికి ప్రతీక. ఏ మనిషి అయినా తలపై వెంట్రుకలతో అందంగా కనిపిస్తాడు. మన శరీరం ఆరోగ్యాన్ని ఎలా కాపాడుకోవాలో అలాగే జుట్టు సంరక్షణ కూడా మన బాధ్యత. జుట్టు యొక్క సరైన పెరుగుదలను ప్రోత్సహించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. కొందరికి గిరజాల జుట్టు, కొందరికి పొడి జుట్టు, మరికొందరికి ఆయిల్ స్కాల్ప్ ఉంటుంది. తల వెంట్రుకలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలు కనిపించిన తర్వాత జుట్టు రాలడం, తలపై చుండ్రు, జుట్టు నెరిసిపోవడం వంటి సమస్యలు కనిపిస్తాయి.

వేసవిలో చెమటలు పట్టడం వల్ల జుట్టు బాగా పాడవుతుంది. చెమట పట్టడం వల్ల జుట్టు రూట్ నుండి బలహీనపడటం ప్రారంభమవుతుంది. దీని వల్ల జుట్టు రాలడం మొదలై జుట్టు పాడవుతుంది. అంతే కాకుండా చెమటలు పట్టడం వల్ల కూడా జుట్టు జిగటగా మారుతుంది. ఇది జుట్టు మీద దురద మరియు చికాకు కలిగిస్తుంది. అలాగే, జుట్టు యొక్క రూపాన్ని కూడా చెడుగా చూడటం ప్రారంభమవుతుంది. అటువంటి పరిస్థితిలో, ప్రజలు వేసవిలో ప్రతిరోజూ హెయిర్ వాష్ చేయవలసి ఉంటుంది. కానీ మీ జుట్టులో జిగట కొనసాగినప్పటికీ, మీరు కొన్ని వస్తువులను ఉపయోగించవచ్చు.

**వేసవిలో జుట్టు జిగటను ఎలా తొలగించాలి?**

1. గుడ్డు పచ్చసొన జుట్టు యొక్క జిగటను తొలగించడానికి మీరు గుడ్డులోని తెల్లసొనను ఉపయోగించవచ్చు. దీని కోసం మీరు 2 గుడ్లు కొట్టాలి. దానికి నిమ్మరసం కలిపి జుట్టుకు పట్టించాలి. ఒక గంట తర్వాత తేలికపాటి షాంపూతో జుట్టును కడగాలి. గుడ్డు పచ్చసొన జుట్టు కుదుళ్లను బిగుతుగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది సెబమ్ ఉత్పత్తిని కూడా తగ్గిస్తుంది. వేసవిలో, మీరు వారానికి 1-2 సార్లు మీ జుట్టుకు గుడ్డు పచ్చసొనను అప్లై చేయవచ్చు.

2. కలబంద కలబందతో వెంట్రుకలు అతుక్కుపోవడాన్ని కూడా తొలగించవచ్చు. కలబంద హెయిర్ మాస్క్ వేసవికి చాలా మంచిదని రుజువు చేస్తుంది. కలబంద స్కాల్ప్ మరియు హెయిర్ రిపేర్ చేస్తుంది. కలబంద చుండ్రు మరియు పొడి జుట్టును కూడా తొలగిస్తుంది. కలబందను జుట్టుకు పట్టిస్తే జిడ్డు జుట్టు సమస్య నయమవుతుంది. దీని కోసం మీరు అలోవెరా జెల్ తీసుకోండి. దీన్ని మీ జుట్టు మరియు తలపై బాగా అప్లై చేయండి. ఒక గంట తర్వాత కెమికల్ ఫ్రీ షాంపూతో జుట్టును కడగాలి.

3. గ్రీన్ టీ జుట్టు యొక్క జిగురును వదిలించుకోవడానికి గ్రీన్ టీని ఉపయోగించడం ప్రయోజనకరంగా ఉంటుంది. దీని కోసం మీరు గోరువెచ్చని నీటిని తీసుకోండి. దానికి గ్రీన్ టీ వేసి, ఆపై ఈ నీటిని మీ జుట్టుకు పట్టించాలి. 30 నిమిషాల తర్వాత జుట్టును నీటితో కడగాలి. ఇది స్కాల్ప్ యొక్క %జూ౦% స్థాయిని నిర్వహిస్తుంది. అలాగే, మీరు పొడి మరియు నిర్జీవమైన జుట్టును వదిలించుకుంటారు. వేసవిలో గ్రీన్ టీని అప్లై చేయడం ద్వారా



సెబమ్ ఉత్పత్తిని కూడా నియంత్రించవచ్చు.

4. ముల్తానీ మిట్టి ముల్తానీ మిట్టి సెబమ్ ఉత్పత్తిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీని కోసం మీరు ముల్తానీ మిట్టిని తీసుకోండి. అందులో రోజ్ వాటర్ కలపాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ను మీ జుట్టు మరియు తలపై అప్లై చేయండి. ముల్తానీ మిట్టిని వారానికి 1-2 సార్లు వెంట్రుకలకు అప్లై చేయడం ద్వారా జిగట తొలగిపోతుంది. మీకు కావాలంటే, ముల్తానీ మిట్టితో కలిపిన టొమాటో గుజ్జును మీ జుట్టుకు కూడా రాసుకోవచ్చు.

5. కొబ్బరి నూనె కొబ్బరి నూనె జుట్టుకు చాలా మేలు చేస్తుంది. ఎండాకాలంలో కూడా కొబ్బరి నూనెను జుట్టుకు రాసుకోవచ్చు. దీనితో, సూర్యుడు మరియు వేడి వలన కలిగే నష్టం నుండి జుట్టును రక్షించవచ్చు. కొబ్బరి నూనె సెబమ్ ఉత్పత్తిని నిరోధించడంలో కూడా సహాయపడుతుంది. వేసవిలో మీ జుట్టు జిగటగా మారడం ప్రారంభిస్తే, మీరు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. దీని కోసం కొబ్బరి నూనె తీసుకోండి. కొద్దిగా వేడి చేసి జుట్టుకు పట్టించాలి. మీరు ఈ నూనెను వారానికి 1-2 సార్లు అప్లై చేయవచ్చు.

# ఎండల్లో డీహైడ్రేట్ అవ్వకుండా ఈ ఫ్రూట్స్ తీసుకోండి



సాధారణంగా సమ్మర్‌లో త్వరగా అలసిపోతారు. ఊరికే డీహైడ్రేట్ అవుతారు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా డైట్ విషయంలో కొన్ని మార్పులు చేయాలి. ఈ సమయంలో పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్స్ ఈ మండే ఎండల నుంచి మంచి రిలాక్సేషన్‌ని ఇస్తుంది. మరి ఈ టైమ్‌లో ఏ పండ్లు తింటే మంచిదో తెలుసుకోండి.

**స్ట్రాబెర్రీస్..**

స్ట్రాబెర్రీస్.. ఇవి కూడా తియ్యగా జ్యూసీ ఫ్లేవర్‌తో ఉంటాయి. జ్యూసీ బెర్రీస్ తినడానికి చాలా మంది ఇష్టపడతారు. వీటితో స్మూతీస్, సలాడ్స్, డెజర్ట్స్‌లో వాడొచ్చు. వీటితో సమ్మర్ డ్రింక్ కూడా ట్రై చేయొచ్చు. అందుకోసం అరకప్పు స్ట్రాబెర్రీస్, అరకప్పు పాలు, సగం అరటిపండు వీటన్నింటిని కలిపి మిక్సీ పట్టండి.

**బ్లూబెర్రీస్..?**

బ్లూబెర్రీస్.. ఇందులో కూడా యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇందులో మంచి టేస్టీ ఫ్లేవర్ ఉంటుంది. వీటిని ఫ్రెష్‌గా తినొచ్చు. జామ్, సాస్‌తో కలిపి తినొచ్చు. వీటిని కుకీల్లా కూడా చేసుకోవచ్చు. అందుకోసం ఏం చేయాలంటే.. ఓ కప్పు బ్లూబెర్రీస్‌ని కొద్దిగా ఫ్రీజ్ చేయండి. ఇప్పుడు ఓ గిన్నెలో కరిగించిన వెన్న వేసి అందులో బ్లూ బెర్రీస్ వేయండి. ఇందులో 1 కప్పు పిండి, పావు కప్పు పంచదార పొడి, అర టీ స్పూన్ బేకింగ్ పౌడర్, చిటికెడు ఉప్పు కలపండి. వీటన్నింటిని బాగా కలపండి. వీటిని 30 నిమిషాల పాటు అలానే ఉంచి తర్వాత పిండిని ముద్దలా చేసి కుకీల్లా చేసి వాటిని బేక్ చేయండి.

**బ్లాక్ బెర్రీస్..**

ఈ జ్యూసీ బెర్రీస్ కూడా సమ్మర్‌కి పెర్ఫెక్ట్ ఛాయిస్. వీటిని స్మూతీస్, సలాడ్స్, బేక్డ్ రెసిపీస్‌లో కూడా వాడొచ్చు. వీటిని సలాడ్‌లో కూడా కలిపి తీసుకోవచ్చు. సలాడ్స్‌లో అనేక రకాల పండ్లు, కూరగాయలతో పాటు బ్లాక్‌బెర్రీస్ కూడా యాడ్ చేయొచ్చు. మీరు బ్లాక్ బెర్రీస్ గుజ్జని, వెనిగర్ , ఆలివ్ ఆయిల్‌తో సలాడ్ ప్రిపేర్ చేయొచ్చు. దీనికి నిమ్మరసం డ్రెస్సింగ్ చేయొచ్చు.

**రాస్ప్‌బెర్రీస్..?**

రాస్ప్‌బెర్రీస్ మరో సమ్మర్ ఫ్రూట్. ఇది తియ్యగా పుల్లగా ఉంటుంది. వీటిని ఇలానే తినొచ్చు. డెజర్ట్స్, జామ్స్‌లో కలిపి తినొచ్చు. మరోలా తినాలంటే.. 2 కప్పుల రాస్ప్‌బెర్రీస్‌ని 3 గంటల పాటు ఫ్రీజ్ చేయండి. ఆ తర్వాత 2 టేబుల్ స్పూన్ల తేనె, 1 టేబుల్ స్పూన్ నిమ్మరసంతో పాటు బ్లెండర్‌లో వేయండి. దీనిని కంటెయినర్‌లో వేసి 3 గంటల పాటు ఫ్రీజ్ చేయండి. దీనిని ఇలా తీసుకుంటే యమ్మీగా ఉంటుంది.

**చెర్రీస్..**

చెర్రీస్.. ఎంతో తియ్యగా ఉండే ఈ పండ్లు. వాటిని ఫ్రెష్‌గా తినొచ్చు. లేదా సలాడ్స్, కాక్‌టెయిల్స్‌లో వాడొచ్చు. ఓ టేస్టీ చెర్రీ స్మూతీ చేయడానికి, 1 కప్పు చెర్రీస్‌ని బ్లెండర్‌లో బ్లెండ్ చేయండి. అరకప్పు పెరుగు ఇందులోన స్పూన్ చియా సీడ్స్, 6 నానబెట్టిన బాదం, 1 టేబుల్ స్పూనె తేనె వేయండి. దీనిని బ్లెండ్ చేసి సర్వ్ చేయడమే.

# పుచ్చకాయ తింటే బీపీ కంట్రోల్, రక్తప్రసరణ మెరుగు



వేసవికాలం అనగానే మనకు పుచ్చకాయలే గుర్తొస్తాయి. ఈ సీజన్లో ఎర్రగా నిగనిగలాడే.. పుచ్చపండ్లు మార్కెట్లో సందడి చేస్తూ ఉంటాయి. ఎండలో బయటకు వెళ్లినప్పుడు పుచ్చకాయ ముక్కలను తిని దాహం తీర్చుకోవడం మామూలే. చూడగానే నోరూరే పుచ్చకాయ తింటే.. ఎండవేడి తగ్గి రీఫ్రెష్ అవ్వడమే కాదు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు. పుచ్చకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. దీనిలో పుచ్చకాయలో 95 శాతం నీరు ఉంటుంది. క్యాలరీలు తక్కువగా, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ పండులో విటమిన్-ఎ, బి1, బి6, సి, పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, బయోటిన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి.

హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది..

పుచ్చకాయలో పొటాషియం మెండుగా ఉంటుంది.. పొటాషియం యూరిన్ ఎక్కువ వచ్చేలా చేస్తుంది. దీంతో హైపర్‌టెన్షన్ కంట్రోల్‌లో ఉంటుంది. పుచ్చకాయలోని లైకోపేన్ గుండెజబ్బుల ముప్పును తగ్గిస్తుందని చెబుతున్నారు. మూత్రం సరిగా రానపుడు, మూత్రం మంటగా అనిపించినపుడు పుచ్చకాయ తింటే మేలు చేస్తుంది.

రక్త ప్రసరణ మెరుగవుతుంది..

పుచ్చకాయలో సిట్రులిన్ అనే అమైనో యాసిడ్ సమృద్ధిగా ఉంటుంది. ఇది నైటిక్ ఆక్సైడ్ ఉత్పత్తయ్యేలా సహాయపడుతుంది. దీంతో రక్తనాళాలు విప్పారతాయి. మన శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా జరుగుతుంది.

డిటాక్స్ చేస్తుంది..

పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది. దీనిలో మినరల్స్ కూడా మెండుగా ఉంటాయి. పుచ్చకాయలోని పోషకాలు ఒంట్లోని ఎసిడిక్ స్వభావాన్ని తగ్గిస్తుంది. పుచ్చకాయ మూత్రం ఎక్కువగా వచ్చేలా చేస్తుంది. దీంతో శరీరంలోని వ్యర్థాలను, విషపదార్థాలను తొలగిస్తుంది. పుచ్చకాయ తరచుగా తీసుకుంటే.. లివర్, కిడ్నీ ఆరోగ్యంగా ఉంటాయి.

కండరాల నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది..

పుచ్చకాయలో ఉండే సిట్రలిన్ అమైనో యాసిడ్ కండరాల నొప్పి నుంచి ఉపశమనం ఇస్తుంది. పుచ్చకాయలో నీరు అధికంగా ఉంటుంది ఇది జీర్ణ వ్యవస్థలోని వ్యర్థాలను బయటకు పంపుతుంది. పుచ్చకాయలో కాల్షియం అధికంగా ఉంటుంది, ఇది ఎముకలను దృఢంగా ఉంచుతుంది.

కంటి చూపు మెరుగుపడుతుంది..

పుచ్చకాయలో విటమిన్ ఏ అధికంగా ఉంటుంది. విటమిన్-ఎ కంటి చూపును మెరుగుపరుస్తుంది.

# నీలగిరి ఆకులతో ఎన్నెన్నో ప్రయోజనాలు



నీలగిరి ఆకులు వాటి తైలం చాలా ప్రసిద్ధి చెందినవి. అనేక ఔషధాలను సైతం నీలగిరి తైలంతోనే తయారు చేస్తారు. ముఖ్యంగా జలుబు, తలనొప్పి నివారణ కోసం చేసే బామ్ కోసం నీలగిరి తైలాన్ని ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఆయుర్వేదంలో కూడా నీలగిరి ఆకులకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ముఖ్యంగా వీటిని నొప్పుల నివారణగాను యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు కలిగిన ఔషధంగాను గుర్తిస్తూ ఉంటారు. నీలగిరి చెట్లు ఎక్కువగా చల్లటి ప్రదేశాలలోనూ కొండ ప్రాంతాల్లోనూ ఎక్కువగా పెరుగుతూ ఉంటాయి. ఇవి భూగర్భ జలాలను ఎక్కువగా తీసుకుంటూ ఉంటాయి. అందుకే ఇవి పర్వతప్రాంతాలు నదీతీరాల్లోనే ఎక్కువగా పెరగడం మనం గమనించవచ్చు.

నీలగిరి తైలం తోనే అనేక ఔషధాలను తయారుచేస్తారు. ముఖ్యంగా జలుబు జ్వరం నివారణ కోసం తయారు చేసే అనేక ఆయుర్వేద లేపనాల్లో ఎక్కువగా వాడుతూ ఉంటాడు.

కీళ్ల నొప్పులు మోకాళ్ళ నొప్పులు ఇతర నొప్పుల నివారణకు నీలగిరి తైలాన్ని ఎక్కువగా ఉపయోగిస్తారు. ముఖ్యంగా నీలగిరి తైలాన్ని మోకాళ్ల నొప్పుల నివారణ కోసం తయారు చేసే ప్రత్యేక తైలాల్లో వాడుతూ ఉంటారు ఇవి ఎంతో ప్రభావంతంగా పనిచేస్తూ ఉంటాయి.

తీవ్రమైన జలుబు పడిశం వంటివి పట్టినప్పుడు నీలగిరి తైలం. మరగబెట్టిన నీళ్లలో వేసి ఆవిరి పట్టిస్తే క్షణాల్లో జలుబు తగ్గుతుందని పెద్దలు చెబుతున్నారు అంతేకాదు. చర్మవ్యాధుల నివారణలోను నీలగిరి తైలం ఎంతో బాగా పనిచేస్తుంది.

నీలగిరి లేదా నీలగిరి తైలం ఆకులు యాంటీ బాక్టీరియల్ యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. శతాబ్దాలుగా, నీలగిరి తైలం ఆకులను సాంప్రదాయ వైద్యంలో గాయాలు నయం చేయడానికి కీటకాలు కాటు, పగిలిన పాదాలు, పొడి చర్మం, కీటకాలు కాటు, జలుబు పుళ్ళు వంటి వివిధ రకాల చర్మ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఉపయోగిస్తారు. నీలగిరి నూనె తేమ ప్రభావాన్ని కలిగి ఉంటుంది చర్మానికి ఉపశమనం కలిగిస్తుంది. నోటి నుండి హానికరమైన బ్యాక్టీరియాను తొలగిస్తుంది కాబట్టి నీలగిరి తైలం సారం మౌత్ వాష్‌లు టూత్‌పేస్ట్‌లను తయారు చేయడానికి కూడా ఉపయోగిస్తారు.

నీలగిరి తైలం మన చర్మంలో ఉండే సిరామైడ్ అనే కొవ్వు ఆమ్లం ఉత్పత్తిని పెంచడం ద్వారా పొడి చర్మాన్ని మెరుగుపరుస్తుంది. సోరియాసిస్, చుండ్రు సమస్యతో బాధపడుతున్న వ్యక్తులు శిరోజాలకు నీలగిరి తైలం నూనె పూయడం వల్ల పొలుసులు, ఎరుపు చర్మం పొడిబారడం తగ్గుతుంది.

నీలగిరి తైలం సబ్బులు, క్లెన్సర్లు, స్టెయిన్ రిమూవర్లు, లాండ్రీ డిటర్జెంట్, గార్డెన్ స్ప్రే వంటి అనేక గృహ శుభ్రపరిచే ఉత్పత్తులను తయారు చేయడానికి ఉపయోగిస్తారు. నీలగిరి తైలం చాలా ఆహ్లాదకరమైన వాసన కలిగి ఉంటుంది. ఇది తివాచీలు,బట్టలపై నూనె, సిరా, గమ్ వల్ల ఏర్పడ్డ కఠినమైన మరకలను సులభంగా తొలగించగలదు.

నీలగిరి తైలం నూనెను చర్మంపై పూసినప్పుడు దోమలు మరియు ఇతర కీటకాలను సమర్థవంతంగా నిరోధించవచ్చు.

# వేసవిలో మట్టి కుండలోని నీళ్లు తాగడం వల్ల ఎన్నో లాభాలు



వేసవికాలం ప్రారంభమైంది. ఈ సీజన్‌లో చెమట ఎక్కువగా వస్తుంది. అటువంటి పరిస్థితిలో, ఒక వ్యక్తి మరింత దాహం అనిపిస్తుంది. నగరాల్లోని మార్కెట్‌లో సీసాలు కొని నీళ్లు తాగుతున్నారు. ఇంట్లో %=ూ% వ్యవస్థను ఏర్పాటు చేస్తారు, అయితే గ్రామంలో కుళాయి నీరు, బావి నీరు ఉపయోగించబడుతుంది. కానీ ఇది కాకుండా నీటిని ప్రయోజనకరంగా చేయడానికి మరొక ఎంపిక ఉంది. మట్టి కుండ వాడకం వేసవిలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

దీంతో నీరు ఔషధంగా మారుతుంది. కుండ నీరు గొంతుకు ఉపశమనం కలిగించడమే కాకుండా, శరీరం నుండి విషాన్ని తొలగించడానికి కూడా పనిచేస్తుంది. పాట్ వాటర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలేంటో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం? దానిని త్రాగడం ఎలా హానికరం?

**మెరుగైన నీటి నాణ్యత:** మంచి విషయం ఏంటంటే, మట్టి కుండ లేదా కాడ నుంచి నీరు త్రాగటం నీటి నాణ్యతను మెరుగుపరుస్తుంది. మట్టి నీటిలోని మలినాలను తొలగిస్తుంది. ప్లాస్టిక్ బాటిల్ లాగా మట్టి కుండలో ఎలాంటి రసాయనాలు వాడరు. కనుక ఇది రసాయన రహితమైనది.

**pH స్థాయి సమతుల్యంగా ఉంటుంది:** నీరు త్రాగేటప్పుడు దాని pH స్థాయి తెలుసుకోవాలి. ఇది శరీరంలోని అంతర్గత అవయవాలకు చాలా నష్టం కలిగిస్తుంది. కుండలో ఉంచిన నీటి pH స్థాయి సమతుల్యంగా ఉంటుంది. కాడ ప్రకృతిలో ఆల్కలీన్, ఇది నీటి ఆమ్ల మూలకాలను సాధారణీకరించడానికి పనిచేస్తుంది. కుండ నీరు తాగడం ద్వారా శరీరం %జూ౦% స్థాయి కూడా కంట్రోల్ చేస్తుంది.

**గొంతుకు మంచిది:** సాధారణంగా ప్రజలు నీటిని చల్లబరచడానికి ఫ్రిజ్‌ని ఉపయోగిస్తారు. ఫ్రిజ్‌లోని నీరు చాలా చల్లగా ఉంటుంది. కొన్నిసార్లు విపరీతంగా మంచు కురుస్తుంది. చల్లటి నీటిని ఎక్కువగా తాగడం వల్ల గొంతు నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. కానీ మట్టి కుండలోని నీరు చల్లగా ఉంటుంది. కానీ అది ఒక స్థాయి వరకు మాత్రమే ఉంటుంది. ఇది గొంతును చికాకు పెట్టదు.

**వేడి నుంచి సేవ్:** ఎక్కువ వేడిగా ఉన్నప్పుడు ప్రజలు వడదెబ్బకు గురవుతారు. చాలా మంది హీట్ స్ట్రోక్‌లో పడిపోతారు. అలాంటి వారు మట్టి కుండలోని నీటిని తాగాలి. నేలలో స్థిరపడిన పోషకాలు శరీరానికి కూడా చేరుతాయి. ఇది శరీరాన్ని ఫిట్‌గా ఉంచుతుంది.

**జీవక్రియను పెంచుతాయి:** ఇది జీవక్రియను పెంచడానికి కూడా పనిచేస్తుంది. ప్లాస్టిక్ బాటిళ్లలో బిస్ ఫినాల్ వంటి విష రసాయనాలు ఉంటాయి. ఈ సందర్భంలో కాడ ధర్మబద్ధమైనది. పాట్ వాటర్ తాగడం వల్ల టెస్టోస్టెరాన్ స్థాయిని సమతుల్యంగా ఉంచుతుంది. శరీరంలో మెటబాలిజం మెరుగ్గా ఉంటుంది.

**కానీ అది నష్టం:** నిత్యం కుండ నీళ్ళు తాగే వారు చాలా మంది ఉన్నారు. అయితే ఈ విషయంలో జాగ్రత్తగా ఉండకండి. చాలా సార్లు కుండలో ఫంగస్ చిక్కుకుంటుంది. ఒక వ్యక్తి ఫంగస్‌తో కలుషితమైన నీటిని తాగితే, అప్పుడు తీవ్రమైన ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంది. వ్యక్తి అనారోగ్యానికి గురి కావచ్చు.

## వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక గవరపాలెంశ్రీ గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల 179వ ఉంజల్ సేవ వైభవంగా జరిగింది. వేదవిదులైన పండితులచే నిర్వహించబడిన ఈ ఉంజల్ సేవను కాండ్రేగుల మురళీకృష్ణ చంద్రకళ, కొణతాల అప్పారావు దేవి, మద్దాల శ్రావణ్ రమ్య శోభిత దంపతులు, కుటుంబసభ్యులు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అన్నమాచార్య వాగ్గేయ వరదయ్యని వ్యవస్థాపకులు తిమ్మ పాత్రుని చక్రవర్తి బృంద సభ్యులచే శివ సంకీర్తనలు భక్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయి, సురేష్ మాస్టర్ బృంద సభ్యుల శివతాండవం ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయ అధ్యక్షులు బొడ్డేడ సన్యాసినాయుడు కార్యదర్శి , కోశాధికారి కర్రి శివ సూర్యనారాయణ, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కరించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి 81 వ వార్డు పరిధిలోని గవరపాలెం రామునాయుడు కాలనీలో కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగన్ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా అనకా పల్లి వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో రత్నాకర్ గడపగడపకు వెళ్లి ఆ ప్రాంత ప్రజల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తమకు ఇచ్చిన జగనన్న ఇళ్ల పట్టాలు జియో టాకింగ్ విషయంపై సమస్యలు తెలియజేయగా వాటిని దగ్గరుండి పరి ష్కరించారు. ఇవే కాకుండా రేషన్ సమ స్యలు ఇతర సమస్యలు క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకు సాగుతుందని అన్నారు. జగనన్న విద్యా దీవెన దీవెన, వసతి దీవెన, అమ్మబడి పథకాల ద్వారా రాష్ట్రంలో విద్యవంతులు శాతం పెరిగిందని అన్నారు. విశాఖపట్నం వేదికగా నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ కారణంగా రాష్ట్రానికి పారిశ్రామికంగా ఎంతో మేలు చేకూరింది అన్నారు. తద్వారా విద్యా ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజల యొక్క సమస్యలను మరింత చేరువుగా తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించడమన్నారు. ఈ ప్రాంతంలో కూడా కొన్ని సమస్యలను గుర్తించామని వాటిని వీలైనంత త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రజా సంక్షేమం కోసమే నిరంతరం పరితపించే శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి వంటి నాయకుడిని రాబోయే ఎన్నికలలో గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీలా శ్యామ్, శిలపరసెట్టీ బాబి, దాడి ఈశ్వరరావు, కాండ్రేగుల శ్రీరామ్, పీలా రాముడు, త్రిమూర్తి, సూరిశెట్టి శివాజీ, బీసెట్టి వర కుమార్, కోటిపల్లి శ్రీను, ఎం మురళి, పోసర్ల కృష్ణ, కాండ్రేగుల ఆదిబాబు, ఎం నాగేశ్వరరావు, దాడి గిరి, కే రామారావు, బి సంతోష్, సిహెచ్ ధనుంజయ్, ఈ బిశెట్టి జగన్, బి శివ, కొణతల పరదేశి నాయుడు, జి భాగ్య లక్ష్మి, కర్రి వెంకట్రావు, రేబాక ఇంద్ర కుమార్, సుంకర వెంకటేశ్వరరావు, ఆడారి రవికుమార్, కోయిలాడ నాగు, కర్రి నూక రత్నం, శ్రీరామదాసు వీర్రాజు, కర్రి కళ్యాణ్ ప్రభాకర్ నాయకులు, కార్యకర్తలు, గృహ సారధులు, కన్వీనర్లు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న సమారాధన



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** 65 వ వార్డు వాంబే కాలనీ కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ వారి ఆర్థిక సహాయంతో ఆలయ చైర్మన్, శ్రీ శ్రీ శ్రీలక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ మెంబర్ 76వ వార్డు వైసీపీ ఇన్ చార్జ్ దొడ్డి రమణ నేతృత్వంలో అన్నసమారాధన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలు ఆలయ నిర్వహకులు అక్షయ తృతీయ సందర్భముగా అన్న సమారాధన లో పాల్గొనడం నా అదృష్టమని అని అన్నారు. శ్రీ శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి కరుణాకటాక్షాలు మనందరిపై ఉండాలని స్వామి వారిని వేడుకుందాం అన్నారు. అభివృద్ధి కోసం విరాళాలు ఇవ్వాలనుకున్న దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో పెంటకోట పైడిరాజు,పప్పల ఆదిలక్ష్మి, గురుసు రామలక్ష్మి, అంగ అప్పలరాజు,బొబ్బిలి స్వాతి, రత్నం,పండూరి రామారావు,పండూరి సత్యవతి, లోవరాజు, సావిత్రి, లక్ష్మి, నాగమణి, రుపా,పద్మ, కవిత, చాందిని,వరలక్ష్మి ,సాజన్ సింగ్,దశరథ్ సింగ్, అనార్కాలీ తదితరులు అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విధి రాసిన రెండు హృదయాల కథ 'రాధకు నీవేరా ప్రాణం'

- ఈ నెల 24న ప్రారంభం- మీ జీ తెలుగులో..

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తెలుగు ప్రేక్షకులకు వినోదం పంచడంలో తిరుగులేని ఛానల్ జీ తెలుగు. వినోదంతోపాటు ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో సరికొత్త సీరియల్తో మీ ముందుకు రాబోతోంది. ప్రేక్షకులకు అసలైన వినోదాన్ని అందించడంలో ముందుండే జీ తెలుగు సరికొత్త కథనాలు, ఆలోచింపజేసే ఇతివృత్తాలతో ఆసక్తికర మలుపులతో సాగే సీరియల్స్ని అందిస్తూ అలరిస్తోంది. ఈ వినోదాన్ని రెట్టింపు చేసేందుకు మరో కథతో మీ ముందుకు రానుంది. రెండు విభిన్న హృదయాల మధ్య సాగే సరికొత్త ప్రేమకథాంశంతో రూపొందుతున్న 'రాధకు నీవేరా ప్రాణం' సీరియల్ ఈ నెల 24 న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు.. మీ జీ తెలుగులో

జీ తెలుగులో ప్రారంభం కానున్న 'రాధకు నీవేరా ప్రాణం' తెలుగు ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని పంచబోతోంది. ఓ చిత్రకారిణి, ఓ పోలీసు అధికారి మధ్య సాగే ప్రణయగాథనే ఈ సీరియల్. ఇద్దరి జీవితాల్లో ప్రమాదం రూపంలో విధి నడిపించే కథతో సాగే ఈ సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులకు దగ్గరవ్వబోతుంది. తన అభిరుచిని సానబెడుతూ మంచి కళాకారిణిగా రాణిస్తూ కుటుంబ బాధ్యతలతో సాగిపోతున్న రాధిక జీవితం ప్రమాదం బారినపడి ఏమైపోయింది?, హాయిగా సాగిపోతున్న ఓ పోలీసు అధికారి జీవితంలో సంభవించిన పెనుప్రమాదం అతనిని ఎలా మార్చింది? మోడువారిన అతని మనసుని ప్రేమ ఎలా కరిగించింది? ఈ భిన్న ధ్రువాల మధ్య ప్రేమ ఎలా వికసిస్తుంది?.. ఈ ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే 'రాధకు నీవేరా ప్రాణం' తప్పక చూడాల్సిందే. ఈ సీరియల్లో నిరుపమ్ పరిటాల, గోమతి ప్రియ జంటగా నటిస్తుండగా, చైత్రా రాయ్ కీలకపాత్రలో కనిపించనున్నారు.

## చంద్రబాబుపై రాళ్ల దాడిని ఖండించిన బుద్ధ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి ప్రధాన ప్రతిపక్ష నేత జెడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీ లో ఉన్న చంద్రబాబు నాయుడు సీనియర్ నాయకుడు ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం లో చంద్రబాబు నాయుడు కాన్వాయ్ పై వైసీపీ మూకలు రౌడీలు మంత్రి ఆదిమూలపు సురేష్ దగ్గర ఉండి రాళ్లు వేయడం పోలీసులు దగ్గర ఉండి చోద్యం చూడడం శాంతిభద్రతులకు విఘాతమని వైసిపి ప్రభుత్వం వైఫల్యమని శాంతిభద్రతలు విఘాతం ఏర్పడిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు విలేకరుల ఇ క్కడ జరిగిన సమావేశంలో జరిగిన సంఘటన తీవ్రంగా ఖండించారు. చంద్రబాబు పర్యటనలో గిద్దలూరు, మార్కాపురం, రోడ్ షోల సభలకు ఓటెత్తిన జనం ను చూసి మంత్రి ఆదిమూలపు సురేష్ కి మతి భ్రమించి రోడ్డుమీద చొక్కా విప్పి రాష్ట్ర మంత్రి అనే విజ్ఞతను మరిచి ఒక ఒక రౌడీ షీటర్ల ఫ్యాక్షనిస్టుల, స్థాయి మరిచి వ్యవహరించడం దుర్మార్గమైన నీతి మాల చర్యగా నాగ జగదీష్ అభివర్ణించారు.

ఒక మంత్రి ముందుండి సాక్షాత్తు ఒక మంత్రి ముందు ఉండి ప్రతిపక్ష నేతపైకి వైసిపి కార్యకర్తలను రెచ్చగొట్టడం హింసకు ప్రేరేపించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయిందని చంద్రబాబు లక్ష్యంగా వైసిపి కార్యకర్తలు రాళ్లు రువ్వితే ఆయనకు రక్షణగా ఉన్న ఎన్ ఎస్ జి కమాండెంట్ తలకు గాయమై మూడు కుట్లు వేయవలసిన పరిస్థితులు రావడం పోలీసులు ఘోర వైఫల్యం కాదా ఆ రాయి నేరుగా చంద్రబాబుకి తగిలి ఉంటే పరిస్థితి ఏ రకంగా ఉండేదో అర్థం చేసుకోవాలని నాగ జగదీష్ అన్నారు. ఒక పథకం ప్రకారమే ముందు రోజు నుండి చంద్రబాబును అడ్డుకోవాలని కార్యకర్తల ప్రణాళిక రచనకు సురేష్ ముందుండి నడిపించారని ఇది జగన్ రెడ్డికి కనపడలేదా హోం మంత్రికి వినపడలేదా తక్షణం హోం మంత్రి రాజీనామా చేయాలని నాగ జగదీష్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో దళితులు,చివరకు దళిత ఉద్యోగులను, కూడా వైసిపి ప్రభుత్వం జగన్ రెడ్డి కనుసన్నులలో బహిరంగ హత్యలు చేయిస్తుంటే నోరు మెదపని మంత్రి సురేష్ తాను దళిత పక్షపాతిని చెప్పుకోవడం సిగ్గుండాలని నాగ జగదీష్ అన్నారు.

ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ మాట్లాడుతూ డాక్టర్ అచ్చన్న ను ముఖ్యమంత్రి సొంత జిల్లాలో వేధించి చంపేస్తే మంత్రి సురేష్ నోరు మెదపలేదని దళితుడైన కార్ డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని వైసిపి ఎమ్మెల్సీ అనంత బాబు హత్య చేసి డోర్ డెలివరీ చేస్తే ఎందుకు స్పందించలేదు సురేష్ నాడు దళితులు కనబడలేదా అనకాపల్లి నియోజకవర్గ అధ్యక్షులు తోటాడు విజయ్ మాట్లాడుతూ కరోనా సమయంలో మాస్కులు అడిగినందుకు డాక్టర్ సుధాకర్ ను నడిరోడ్డుపై పోలీసులతో కొట్టించి పిచ్చివాడిగా చిత్రీకరించి సుధాకర్ ను పొట్టన పెట్టుకోలేదా చీరాలలో కిరణ్ ను హత్య చేసింది వైసీపీ ప్రభుత్వంలో పోలీసులే ఇటీవల జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో మహిళను హత్యాయత్నం చేసి చంపేశారు వీటిపై మంత్రిగా మీకు బాధ్యత లేదా? అని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ అనకాపల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ తోటాడ విజయ్ ప్రశ్నించారు.

## విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ చర్యలను ఖండిస్తున్నాం: ఫ్యాప్టో

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** మునుపెన్నడూ లేని విధంగా ఉపాధ్యాయులను, విద్యాశాఖ అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ, ఎక్కడికి అక్కడ ఉపాధ్యాయులను విద్యాశాఖ అధికారులను సస్పెన్షన్ చేస్తూ, కల్లోలాన్ని సృష్టిస్తున్న చర్యలను ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తోంది. విద్యార్థుల ఇళ్లకు వెళ్లి విద్యాశాఖ ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించటం అనేది సరైనది కాదని, తల్లిదండ్రులు విద్యార్థులు గ్రామస్తుల మధ్య ఉపాధ్యాయుల పట్ల ఆగ్రహంగా వ్యవహరించడం, అక్కడికక్కడ సస్పెన్షన్లు చేస్తున్నట్లుగా ప్రకటించటం, ఇటువంటి చర్యల వలన విద్యారంగం మెరుగు పడదని, విధి నిర్వహణ పట్ల ఉపాధ్యాయులు అధికారులు అంకితభావంతోనే పనిచేస్తున్నారని, ఇటువంటి చర్యలు విద్యాశాఖను అవమానానికి గురిచేసినట్లేనని ఫ్యాప్టో ప్రతినిధులు ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్న విద్యా వ్యవస్థను చులకన చేయటం ప్రైవేట్ విద్య వైపు ప్రజలు మళ్ళడానికి దోహదపడుతుంది కానీ, ఇవేవీ ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసే చర్యలు కావని, ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు బుక్స్, వర్క్ బుక్స్, యూనిఫార్మ్ అందజేయడంలో అనేక పరిపాలనాపరమైనటువంటి ఇబ్బందులు సరి చేయకుండా, ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు సక్రమంగా చేయలేని స్థితిలో ప్రభుత్వం ఉండి ఉపాధ్యాయులను దఫా దఫాలుగా, అనేక రకాలుగా అవమానాలకు గురి చేస్తూ, కక్ష సాధింపు చర్యలు చేపట్టడాన్ని ఫ్యాప్టోపక్షంగా తీవ్రంగా ఖండించడమే కాక అవసరమైతే అన్ని ఉపాధ్యాయ సంఘాలతో కలిపి ఉద్యమాన్ని చేపట్టి ఎదుర్కొంటామని ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రకటన విడుదల చేసిన వారిలో ఫ్యాప్టో శ్రీకాకుళం జిల్లా చైర్మన్ మజ్జి మదన్ మోహన్, సెక్రటరీ జనరల్ కొమ్ము అప్పలరాజు పొందూరు అప్పారావు, ఎస్వి రమణమూర్తి, బెంక చలపతిరావు, పేకేటి రామారావు, కొప్పల డేనియల్, ఎస్ గోవిందరాజులు ఉన్నారు.

## మధుర గాయని ఎస్. జానకి పుట్టినరోజు (ఏప్రిల్ 23)



ఎస్.జానకి గా అందరికి పరిచయమైన శిష్ట శ్రీరామ మూర్తి జానకి భారతీయ నేపథ్య గాయని. జానకి తన 50 సంవత్సరాల పైన సినీ జీవితంలో దాదాపు 50,000 పైగా పాటలు ఎక్కువగా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషలలో పాడారు. వివిధ భాషలలో పాడిన జానకి గారు తనే స్వయంగా మలయాళం, కన్నడ భాషలలో ఎక్కువగా పాడాను అని ప్రకటించారు. ఉత్తమ గాయనిగా జాతీయ పురస్కారం 4 సార్లు, 31 సార్లు వివిధ రాష్ట్రాల ఉత్తమ గాయని పురస్కారం పొందారు.

ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాడిన పాటలు, ఎస్ పి బాలసుబ్రహ్మణ్యంతో కలసి పాడిన పాటలు ఎంతో ప్రసిద్ధి. మైసూరు విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ పొందారు. తమిళనాడు ప్రభుత్వం కలైమామణి పురస్కారం పొందారు. దక్షిణ భారత కళాకారులకు సరియైన గుర్తింపు లభించడం లేదు అని 2013 లో భారత ప్రభుత్వం ప్రకటించిన పద్మ భూషణ్ పురస్కారాన్ని తిరస్కరించారు.

1957 లో విధియిన్ విలయాట్టు అనే తమిళ సినిమాతో తన కెరీర్ ను ప్రారంభించిన జానకి సెప్టెంబరు 2016 న తాను పాడటం ఆపేస్తున్నట్లు ప్రకటించారు.

జానకి గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకా, పల్లపట్ల గ్రామంలో శ్రీరామమూర్తి, సత్యవతి దంపతులకు జన్మించింది. జానకి తండ్రి శ్రీరామమూర్తి ఉపాధ్యాయుడు, ఆయుర్వేద వైద్యుడు. ఉద్యోగ రీత్యా ఈయన కరీంనగర్ జిల్లాలోని సిరిసిల్లలో ఉండేవాడు. చిన్నతనం నుంచి జానకి సంగీతం పట్ల ఎంతో మక్కువ చూపేది. తన మూడవ ఏట నుంచే అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం మొదలు పెట్టింది. ఉద్దండులైన సంగీత విద్వాంసుల వద్ద శిష్యరికం చేసింది. బాల్యంలోనే సినీ సంగీతంపై ఆకర్షితురాలయ్యింది. లతా మంగేష్కర్, పి.సుశీల, జిక్కి, పి.లీల పాడిన పాటలు తన కార్యక్రమాల్లో పాడుతూ ఉండేది. నాదస్వరం విద్వాన్ పైడిస్వామి వద్ద సంగీతం నేర్చుకున్న జానకి తన 19వ ఏట మామయ్య సలహా మేరకు, చెన్నైలోని ఏవీయం స్టూడియోలో పాడటం ఆరంభించిన జానకి మద్రాసుకు మారింది.

తొలినాళ్లలో ఏవీయం స్టూడియో గాయనిగా ఉండి, 1957లో టి.చలపతిరావు సంగీత దర్శకత్వంలో రూపొందిన తమిళ చిత్రం విధియిన్ విలాయత్తులో తన గాత్రాన్ని అందించడంలో సినీ ప్రస్థానం మొదలయ్యింది. ఎమ్మెల్యే చిత్రం ద్వారా తెలుగు వారికి దగ్గరయింది. ఈ చిత్రంలో తన పాట ఎంతో పేరు తెచ్చిపెట్టింది. అలా మొదలైన ఈమె గానం ఎన్నో మలుపులు తిరుగుతూ దినదిన ప్రవర్ధమానంగా సాగుతూ ఆబాల గోపాలాన్నీ అలరింపజేసింది. తెలుగులో విజయవంతము అయిన ఎన్నో చిత్రాలకు పాటలు పాడింది. 1957వ సంవత్సరంలో తన కెరీర్ను ప్రారంభించిన జానకి.. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ మున్నగు అనేక భారతీయ భాషలలో పాటలు పాడినది. జానకి పాటల రచయిత, కర్ణాటక గాత్ర సంగీత విద్వాంసురాలు, సంగీత దర్శకురాలు కూడా. కృష్ణుని,షిర్డీ సాయిబాబా భక్తురాలైన ఈమె చాలా సమయము పూజలలో గడుపుతుంది. అంతేకాక మీరా పై అనేక భక్తిగీతాల క్యాసెట్లు రికార్డు చేసి విడుదల చేసింది. ఉషా కిరణ్ మూవీస్ వారి 'మౌన పోరాటం' చిత్రానికి సంగీత దర్శకత్వం వహించి, భానుమతి, లీల తర్వాత మూడో మహిళా సంగీత దర్శకురాలిగా పేరు గడించింది.

పాటల్లో మిమిక్రి మిక్స్ చేసి సంగీత ప్రపంచాన్ని ఇలా కూడా మెప్పించింది. పదహారేళ్ళ వయసు చిత్రంలోని కట్టుకథలు చెప్పి.. నేను కవ్విస్తే.. పాటలో పండు ముసలావిడ గొంతు.. గోవుల్లు తెల్లన.. గోపయ్య నల్లన పాటలో చిన్న పిల్లాడి గొంతు, పెద్ద వాళ్ళ స్వరం... చిన్నారిపొన్నారి కిట్టయ్య పాటలో పిల్లాడి గొంతు.. శ్రీవారి శోభనం చిత్రంలోని-అలకపాన్పు ఎక్కనేల చిలిపి గోరింక- పాటలో హీరోయిన్ బామ్మ గొంతులతో పాట పాడి తనది ఎవరూ గెలువలేని ప్రత్యేకత అని నిరూపించుకున్నది, జానకి. జానకి గొంతులో ఎన్నెన్నో భావాలు.. మేఘమా దేహమా పాటలో ఆమె గొంతు పలికిన ఆర్ద్రత.. ఆకాశం ఏనాటిదో అనురాగం ఆనాటిది అంటూ సాగే పాటలో ఆమె స్వరం పలికిన ప్రేమ తత్వం.. వెన్నెల్లో గోదావరి అందం పాటలో ఆమె గొంతులో పలికించిన ఆవేదన.. తొలిసారి మిమ్మల్ని చూసింది అంటూ సాగే పాటలో ఆమె స్వరంలో ప్రతిఫలించిన అల్లరి ఎన్నటికీ మరచిపోలేని రీతిలో ఉంటాయి. అలనాటి జమున నుంచి నిన్నమొన్నటి హీరోయిన్ల వరకూ ఐదు తరాల హీరోయిన్లకి ఆలంబన అయింది. తెరముందు కనిపించే హీరోయిన్లకి ఆమె స్వరం అతికినట్టు సరిపోతుంది. అదీ జానకి ప్రత్యేకత.

ఒక గాయని 55 ఏళ్ళపాటు పాటలు పాడుతూ శ్రోతలను అలరించడం మామూలు విషయం కాదు. అంత సుదీర్ఘమైన నేపథ్య గాన జీవితంలో కడదాకా ఒకే విధంగా ఆలపించడం ఇంకా కష్టం. ఐదారు తరాల హీరోయిన్లకి గొంతు అరువిచ్చి ఒప్పించడం, వయసు మీదపడినా ఆ ప్రభావం గొంతుమీద పడనివ్వకపోవడం... ఇవన్నీ అందరికీ సాధ్యమయ్యే విషయాలు కావు. అది ఎస్.జానకి కే సాధ్యమని నిస్సందేహంగా చెప్పవచ్చు. మధురమైన సంగీతం, తిరుగులేని స్వరసంపదతో జానకి కెరీర్ ఎదురు లేకుండా సాగింది. వేలకొద్దీ పాటలు పాడింది జానకి. వాటిలో మంచి పాటలు ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి. ఏదో అస్పష్టమైన అజ్ఞాతమైన భావాన్ని కలిగించే మూడీ సాంగ్స్... కిర్రెక్కించే హుషారైన జాలీ సాంగ్స్.. రెండు రకాలూ పాడగలిగింది జానకి గళం.

హిందీ, సింహళం, బెంగాలి, ఒరియా, ఇంగ్లీషు, సంస్కృతం, తుళు, సౌరాష్ట్ర, జపనీస్, జర్మన్ భాషలు తెలిసిన జానకి, ఘంటసాల, డాక్టర్ రాజ్‌కుమార్, వాణి జయరాం, కె.జె. జేసుదాస్, ఎల్.ఆర్. ఈశ్వరి, పి. జయ చంద్రన్, పి.లీలా, కె.ఎస్. చిత్ర, సుజాత, జెన్సీ, పి.బి. శ్రీనివాస్, ఇళయరాజా, ఎస్.బి. బాలసుబ్రహ్మణ్యం వంటి పలువురు ప్రముఖ గాయకులతో పనిచేసింది. నీ లీల పాడెద దేవా...అనే పాట అరుణాచలం సన్నాయితో పోటీపడి పాడింది. జానకి కొంతకాలం సిరిసిల్లలో, రాజమండ్రిలో ఉన్నారు. రాజమండ్రిలో గాడవల్లి పైడిస్వామి అనే నాదస్వర విద్వాంసుని దగ్గర కీర్తనలు నేర్చుకున్నది. భారతీయ గాయనిలలో యస్, జానకి ప్రత్యేకమైన గాయనిగా పేరుపొందినది., జానకి ప్రత్యేక అనుకరణ కళాకారిణి.

జానకి వి.రామ్‌ప్రసాద్‌ను వివాహమాడి చెన్నైలో స్థిరపడ్డారు. రామ్‌ప్రసాద్ 1990 లలో మరణించారు. ఈమెకు మురళీకృష్ణ అనే కుమారుడు ఉన్నారు. 1977, 1981, 1984, 1992 లలో ఉత్తమ నేపథ్య గాయని అవార్డు అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే నంది అవార్డులు 10 సార్లు అందుకుంది. 1986లో కలైమామణి1997లో ఫిలింఫేర్ దక్షిణ భారత సాహిత్య అవార్డు 2002లో ఎచీవర్ అవార్డు 2005లో స్వరాలయ జేసుదాసు ప్రత్యేక పురస్కారం 2009లో గౌరవ డాక్టరేట్, 2011లో కర్నాటక బసవభూషణ్ అవార్డు, 2012లో నిత్యనూతన గాత్రంగా విజయా మ్యూజికల్ అవార్డు, 2013లో మా మ్యూజిక్ జీవిత సాఫల్య అవార్డు అందుకున్నారు. వీటితోపాటు తమిళనాడు సినీ అవార్డులు 7, ఒరియా సినీ అవార్డుల్లో ఉత్తమ నేపథ్య గాయనిగా, కేరళ రాష్ట్ర ఉత్తమ గాయనిగా 11 అవార్డులు సాధించింది.

జానకి గురించి ఇళయరాజా ఒక తమిళ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో, "జానకమ్మకి తేనె ఖర్చు ఎక్కువ. ఆమె దినామూ కొన్ని లీటర్ల తేనె తాగుతుంటాది. లేకపోతే ఆమె గాత్రంలో అంత మాధుర్యం ఎట్టా వచ్చునప్పా" అని ఆమె గాత్ర మాధుర్యం గురించి చమత్కరించారు .

**డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్**
**9490833108.**

# ఎ పి టిడ్కో చైర్మన్‌కు ఘన స్వాగతం పలికిన ముస్లిం సోదర సోదరీమణులు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** రంజాన్ పండగ పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఏ.పి.టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ ను ఘనంగా సన్మానించారు.పర్యటనలో భాగముగా షేక్ అబ్బు,షేక్ కరీం(ఎంపీటీసీ), మహ్మద్ అస్లాక్,షేక్ అశ్లాఉద్దీన్ మత పెద్దల ఆహ్వానం మేరకు బెలగాం బైపాస్ రోడ్ ప్రాంతాలలో ఉన్నటువంటి మసీదులలో నిర్వహించే రంజాన్ పండుగ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది.రంజాన్ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడ్కో ఛైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్ కి ముస్లిం మత పెద్దలు ఆత్మీయంగా పలకరిస్తూ,హర్ష ద్వానాలతో సాదర స్వాగతం పలుకుతూ, రాబోయే రోజుల్లో అత్యున్నత స్థాయిలో పదివి లో కొన సాగాలని ఆశీర్వదిస్తూ తమ మసీద్ నిర్మాణాలలో సహకారం అందించిన చైర్మన్ ను ఘనముగా సత్కరించడం జరిగింది.ఛైర్మన్ రంజాన్ పండుగ విశిష్టత గురుంచి మాట్లాడుతూ ప్రపంచములో ఉన్నటువంటి ముస్లిం దేశాలలో ముస్లింలు చాంద్రమాన కేలండర్ అనుసరిస్తారు. చాంద్రమానాన్ని అనుసరించే ఇస్లామీయ కేలండర్ తొమ్మిదవ నెల రంజాన్ దీనిని ముస్లింలు అత్యంత పవిత్రమైనదిగా ఈ నెలను భావిస్తారు. దానికి ప్రధానమైన కారణం దివ్య ఖురాన్ గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే, క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాసం.ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన 'రోజా' ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మాలకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం. ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యమున్న రంజాన్ మాసం ప్రత్యేక ప్రార్థనలు, కఠిన రోజు ఉపవాస దీక్షలు, దానధర్మాలు, ఆధ్యాత్మిక సందేశాలతో సాగుతుంది. మహ్మద్ ప్రవక్త లా ఇల్లాహ ఇల్లాల్ల అనే సూత్రం ప్రకారం మానవులను కష్టాల నుంచి కాపాడేందుకు ఈ మాసాన్ని సృష్టించినట్లు చరిత్ర చెబుతోంది. ఈ మాసంలో రోజుకు ఐదు పర్యాయాలు నమాజ్‌తో పాటు ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పవిత్ర మాసంలో దానధర్మాలకు కూడా ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నెలలో చనిపోతే నేరుగా స్వర్గానికి చేరుతారని, నరకపు ద్వారాలు మూసి ఉంటాయని ముస్లింల ప్రగాఢ నమ్మకం అని రంజాన్ పండుగను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ అంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి అయిన తర్వాత వారి సారధ్యంలో కుల,మతాలకు అతీతంగా ప్రవేశపెట్టిన అనేక సంక్షేమాభివృద్ధి పథకాలు, షాదీ తోఫా లాంటి కార్యక్రమాలు సుపరిపాలన ద్వారా ప్రజలకు చేస్తున్న మేలు తెలియజేయడం జరిగింది.తదుపరి పండుగ సందర్భంగా తన సొంత నిధులతో వారి కి పండుగ సామగ్రి ని అందజేయుట జరిగింది.ఈ కార్యక్రమంలో మైనార్టీ ఎం పి టి సి కరీం సులేమాన్ పాషా ,ఖాజా హుస్సేన్,షేక్ సలీం,ఎస్.ఏం.బాషా, అబ్దుల్ ముషీం,షేక్ సలీం,షేక్ శాదీబ్,షేక్ సత్తార్,షేక్ వాహ్బుత్ సంభందిత వార్డ్ ముఖ్య నాయకులు,పెద్ద ఎత్తున ప్రజలు, యువజన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆటపాటలతో కూడిన విద్యతోనే చిన్నారుల్లో వికాసం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాంనగర్, నజరేన్ ప్లే స్కూల్ యు.కె.జి. గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక హోటల్లో జరిగిన ఈ కార్యక్రమానికి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, మాజీ ఎంపి జి.వి. హర్ష కుమార్ లు గౌరవ అతిధులుగా పాల్గొన్నారు. యూకేజీ పూర్తి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ సందర్భంగా మెడల్స్,సర్టిఫికేట్ లు ప్రదానం చేశారు. బాల్యం నుండే చక్కని విద్య అవసరమని, ఆ దిశగా కృషి చేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని మేయర్ అభినందించారు. ఆట పాటలు ఆహ్లాదకర వాతావరణంలో చిన్నారులకు విద్యను అందించాలని సూచించారు. మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో పాటు అతిథులను స్కూల్ కరస్పాండెట్ ఇమ్మానుయేల్,ప్రిన్సిపాల్ ప్రతిమ సత్కరించారు. కార్యక్రమంలో టింపనీ స్కూల్స్ విశాఖ డైరెక్టర్ వందన అబ్రహాం, 28వ వార్డు వైసీపీ ఇంచార్జి పల్లా దుర్గ రావు, పిసిహెచ్ అప్పారావు,రెవరెండ్ జి.స్టీవెన్ పీటర్, కార్తిక్,విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గడప గడప'లో సంతోషం.. ప్రభుత్వంపై పెరిగిన విశ్వాసం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందించే సమయంలో లబ్ధిదారుల కళ్ళల్లో సంతోషం, ప్రభుత్వంపై వారికి పెరిగిన విశ్వాసం స్పష్టంగా కనిపిస్తోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన జీవీఎంసీ విలీన గ్రామాలైన కొప్పాక కేఎన్ఆర్ పేట, సిరిసపల్లి కేఎన్ఆర్ పేట ప్రాంతాలలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వాటిని శ్రద్ధగా విన్న ఆయన ఆయా సమస్యలను తక్షణం పరిష్కరించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కొన్నిచోట్ల రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వీటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా, మంత్రి అమర్నాథ్, పార్టీ శ్రేణులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అమర్నాథ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అన్ని వర్గాల జీవితాలకు భరోసా కల్పించిందని అన్నారు. పేదల కష్టసుఖాలు తెలుసుకుని, వారిని ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని మంత్రి అమర్నాథ్ చెప్పారు. ప్రజల మనోభావాలకు అనుగుణంగా నడుచుకుంటున్న ఈ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో పెద్ద మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మత్స్యకారులకు అన్యాయం జరిగితే జనసేన పార్టీ సహించదు



**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** పిఠాపురం పట్టణ జనసేన నాయకులు డాక్టర్ పిల్లా శ్రీధర్ తీర ప్రాంతంలో గల అమీనాబాద్ వృత్తికారులను కలిసి వారి యొక్క సమస్యలపై చర్చించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృత్యకారులకు వేట నిషేధ సమయంలో ప్రభుత్వం ఇచ్చే భృతి 10000 వారికి సరిపోవడం లేదని వాటిని 30 వేలకు పెంచాలని అలాగే డీజిల్ పై ఇస్తున్న సబ్సిడీని 3000 లీటర్ల వరకు పెంచాలని తీర ప్రాంతంలో కోతకు గురవుతున్న దాన్ని రక్షణ గోడ నిర్మించి శాశ్వత పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అలాగే మత్స్యకారులకు ఏ విధమైన అన్యాయం జరిగినా జనసేన పార్టీ సహించేది లేదని ఆయన అన్నారు.

# లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి లో సర్వాయికల్ క్యాన్సర్ కి వాక్సిన్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ( సర్వాయికల్ ) కి ప్రత్యేక వాక్సిన్ ఇప్పుడు నగరంలోని లయన్స్ క్యాన్సర్ ఆసుపత్రి లో అందుబాటులో ఉందని ఆసుపత్రి మేనేజింగ్ ట్రస్టీ లయన్ డాక్టర్ వి ఉమా మహేశ్వరరావు పేర్కొన్నారు.

"క్వాడ్రివాలెంట్ హ్యూమన్ పాపిల్లోమా వైరసలి సెరోటైప్ 6,11, 16 మరియు 18 కలిగిన భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ హెచ్ పి వి వ్యాక్సిన్ "సెర్వావక్" అని సెరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా మీకు మొదటిసారిగా పరిచయం చేస్తోందని మీకు తెలియజేస్తున్నందుకు సంతోషంగా ఉంది.

"సెర్వావక్" భారతదేశంలో 9-26 సంవత్సరాల వయస్సు గల పురుషులు మరియు స్త్రీలకు లైసెన్స్ పొందింది.

**షెడ్యూల్:** 9-14 సంవత్సరాల 2 మోతాదుల షెడ్యూల్ 0, 6 నెలలకు, 15-26 సంవత్సరాలు 3 మోతాదులు, 0, 2 & 6 నెలలకు షెడ్యూల్.

ప్రస్తుతం "సెర్వావక్" డెల్టాయిడ్ ప్రాంతంలో యమ్ ఐ ఇంజెక్షన్ కోసం 2(0.5 యం ఐప్రతి డోస్) డోస్‌లను కలిగి ఉన్న మల్టీ డోస్ వైల్స్‌తో అందుబాటులో ఉంది, సెరావాక్ కోసం డాక్టర్ షెల్ఫ్ లైఫ్ 36 నెలల పాటు సీసా తెరిచింది మరియు ఒకసారి తెరిచిన వెంటనే ఆచరణాత్మకంగా ఉపయోగించాలి. సాధ్యం మరియు 6 గంటల్లో +2°C మరియు +8C మధ్య ఉంచినప్పుడు.

రూ.4000/- ధర కలిగిన 2 డోస్ సీసా. ప్రతి డోస్: రూ.2000/-.

ప్రధాన ప్రయోజనం ఏమిటంటే ఇది పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ సిఫార్సు చేయబడింది మరియు రోగికి చాలా సరసమైన ధర. ఈ వ్యాక్సిన్ మా లయన్స్ క్యాన్సర్ మరియు జనరల్ హాస్పిటల్, విశాఖపట్నంలో అందుబాటులో ఉంది. దయచేసి సదుపాయాన్ని ఉపయోగించుకోండి మరియు సంభావ్య గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడానికి పై వయస్సు గల స్త్రీ పురుషుల మధ్య ప్రచారం చేయండి.

# హేమసుందర్‌కు ఉగాది పురస్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సమాజంలో మంచిని ప్రభావితం చేసే శక్తి గురు స్థానంలో ఉన్న ఉపాధ్యాయులు, సమాజాభివృద్ధికి నిరంతరం పాటు పడే జర్నలిస్టులకు మాత్రమే ఉంటుందని శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి స్వామి స్వాత్మానందేంద్ర సరస్వతి అన్నారు. ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో వాస్తవం దినపత్రిక ఉగాది పురస్కారాలను ఆయన అందించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభావంతులను వాస్తవం ఎడిటర్ తిర్లంగి హరి,కార్మిక నాయకుడు మంత్రి రాజశేఖర్ లు స్వామీజీచే దుస్సాలువాతో సత్కరించి జ్ఞాపికలు అందచేశారు.

ఈ నేపథ్యంలో మీడియా రంగంలో విశేష సేవలు అందించిన సీనియర్ జర్నలిస్ట్ నేమాల హేమసుందరరావుకు వాస్తవం ఉగాది పురస్కారాల ప్రధానోత్సవంలో భాగంగా ఆత్మీయ అభినందన సత్కారం చేశారు. ఈ సందర్భంగా శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానంద సరస్వతి మాట్లాడుతూ శ్రీ శారదా పీఠం నిరాదరణకు గురైన వర్గాల వెంట ఉంటుందని అన్నారు.

ప్రధానంగా విశాఖ జిల్లా గిరిజన ప్రాంతాల్లో హైందవ ధర్మాన్ని కాపాడే క్రమంలో గిరిజనులను ఆలయాలకు మరింత చేరువ చేస్తుందని తెలిపారు. అరకు పాడేరు లాంటి గిరిజన ప్రాంతాల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక సహకారం కూడా శారదా పీఠం అందిస్తోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో హేమసుందర్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు ఎంఆర్ఎన్ వర్మ, ఎన్ఎన్ఆర్, హరనాథ్ రామచంద్రరావు, కిల్లి ప్రకాష్,చక్రవర్తి,శేశెట్టి రామకృష్ణ, వివిధ రంగాలలో సేవలందిన వారిని స్వామీజీ సత్కరించి అభినందనలు తెలిపారు.కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వాస్తవం ప్రతినిధి వి.హేమ సుందర్ వ్యవహరించారు.

అంతకుముందు చిన్నారుల వివిధ సాంస్కృతిక కళా ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.






VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Visakhapatnam : Cell : 9346314199, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921,
Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488